జాతీయ యుద్ధరంగం రద్దు
—2-వ పేజీ

మాస్కోకు చైనాప్రధాని ప్రయాణం
—4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316405

దక్షిణభారత అర్యమహాసభ
—3-వ పేజీ

నాయకత్రయ సమావేశం: స్టాలిన్ ధోరణి
—2-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. TUESDAY. 5th June, 1945. No. 54. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

భారతదేశానికి స్వాతంత్ర్యం ఇస్తే, జపానుపై శీఘ్ర విజయం

"రష్యా బ్రిటన్లకు బెడిస్తే దీర్ఘకాల శత్రుత్వం తప్పదు"

కార్మికపక్షకర్తవ్యం: క్రిప్స్ హెచ్చరిక

బ్రిటన్లో ఎన్నికల సంరంభప్రారంభం

లండన్, జూన్ 3: సర్ స్టాఫర్డ్ క్రిప్స్ మొదలైన ప్రముఖులు రంగంలోకి దిగడంతో ఎన్నికల సంరంభం ఒకదారినపడింది. శత్రు చర్చిల్ చేయనున్న రేడియో ఉపన్యాసంతో ఈ సంరంభం మరింత చురుకెక్కుతుంది.

రష్యా బ్రిటన్ల మధ్య స్పర్ధలువస్తే దీర్ఘకాల శత్రుత్వం, పోరాటం సంభవిస్తాయనీ, కనుక స్పర్ధలు రాకుండా చేయడానికి ఎంతైనా ప్రయత్నించాలనీ, ఇందుకు ఇతరపక్షాలవారికంటే కార్మికపక్షంవారే ఎంతో సమర్థులనీ సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఒక హెచ్చరిక చేశాడు. బ్రిటిషు ప్రజానీకం రష్యాతో సంపూర్ణస్నేహ, సహకారాలనే ఖాంక్షిస్తున్నదనీ, ఇందుకు భిన్నంగా వినబడే మాటలు రష్యా ఆశేయాలంటే హడలుపుట్టిన వాళ్ళనీ, వాళ్ళు బ్రిటిషు ప్రజాభిప్రాయాన్ని వెల్లడించరనీ అతడన్నాడు. రష్యన్లు ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని కోరతారనీ, బ్రిటిషర్లు రాజకీయ ప్రజాస్వామ్యాన్ని కోరతారనీ ఉభయులకూ మైత్రి కుదరాలంటే ఈ తేడాను సర్దుబాటు చేసుకోవాలనీ, బ్రిటన్ నిజంగా తన స్నేహాన్ని కోరుతున్నదా లేక ఏదో యుద్ధకాలంలో ఉపయోగించుకోవడానికి చూస్తున్నదా అని రష్యన్లు అనుమానిస్తున్నారనీ, రష్యన్ల విషయంలోకూడా, వాళ్లు తమ సరిహద్దులోని దేశాలలో తమకు లోబడి ఉండే ప్రభుత్వాలను నిలపాలని ప్రయత్నిస్తున్నారని బ్రిటిషువారు సంశయిస్తున్నారనీ, ఈ అనుమానాలకు ఆధారంలేదని తన అభిప్రాయమనీ క్రిప్స్ అన్నాడు.

హ్యూడాల్టన్ డెర్బీలో మాట్లాడుతూ, కన్సర్వేటివ్‌లకూ, కార్మికులకూ జరుగుతున్న ఈ పోరాటంలో కన్సర్వేటివ్‌లకూ చర్చిల్‌కూగల వ్యత్యాసాన్ని గుర్తించాలనీ, వెనక లాయిడ్ జార్జిని చేసినట్లే ఇప్పుడు చర్చిల్‌ను కూడా కన్సర్వేటివ్‌లు వెన్నున పొడవవచ్చుననీ అన్నాడు.

సర్ ఆర్చిబాల్డ్ సింక్లేర్ స్కాట్లండులో మాట్లాడుతూ, జపాన్‌ను ఓడించే విషయంలో తన లిబరల్ పక్షం చర్చిల్‌కు సాయం చేస్తుందనీ, కన్సర్వేటివ్‌లూ, కార్మిక పక్షంవారు ప్రభుత్వాధీనమా లేక ప్రత్యేకవ్యక్తుల అధీనమా అన్న విషయమై చేసే ఎడతెగని వివాదంతో లాభంలేదనీ ఎవరివల్ల సైతేనేం పని జరగడం ప్రధానమనీ అదే తమపక్షం అభిప్రాయంఅనీ అన్నాడు.

అమెరికా పోటీగా నిల్చిన పామీదత్తు స్పార్క్ బ్రూక్ నియోజక వర్గంలో ప్రచారం ప్రారంభిస్తూ ఇట్లా ఉపన్యసించాడు: అమెరికా విధానంవల్ల భారత ప్రతిష్టంభన పరిష్కారం కాకుండా ఉందనీ, అందువల్ల తూర్పు యుద్ధం త్వరగా తేమలడంలేదనీ, అక్కడ పోరాటంలో పాల్గొంటున్న మన వాళ్లు అభిప్రాయపడుతున్నారు. అందరూ అమెరికా ఓడిపోవాలనీ నేను గెలవాలనీ కోరుకున్నారట. అమెరికా ఇండియా కార్యదర్శి హోదాలో ఉన్నందుకే కాదు ఈపోటీ, యుద్ధానికి పూర్వం జర్మనీ, ఇటలీ, జపాన్‌లంటే సౌముఖ్యం, సోవియట్ రష్యా అంటే వైముఖ్యం చూపి, యుద్ధానికి కారకులైన శత్రులలో ప్రముఖుడు అవడంవల్లకూడా. స్పార్క్ బ్రూక్ ప్రజలు అమెరికాని ఓడించితీరాలి. ఆవిధంగా అతణ్ణి ప్రజాజీవితంలోనుంచి వెడలనడవాలి. ప్రజల హక్కును నిలపాలి.

కోపదారుల కూటమి

సైన్యంలో చేరి నానాబాధలూ పడుతున్నవారికి భవిష్యత్తు విషయమై ఆశలేమీ కానరానందున వారిలో కోపదారులైన వారందరూ ఒక కూటమిగా ఏర్పడ్డారనీ. వారి తరఫున బ్రిగడీర్ ఎరిక్ డర్మాన్ యీ యెన్నికలలో పాల్గొంటున్నాడనీ, శత్రు ప్రభుత్వంలో సైనికులకేమీ సుఖం ఉండదు కనక శత్రులు గెలవకుండా అతడు పాటుపడుతున్నాడనీ 'డెయిలీ మిర్రర్' పత్రిక ఒక వృత్తాంతాన్ని ప్రముఖంగా ప్రకటించింది.

వేవెల్‌ప్రభువు వచ్చి చేసే ప్రకటనలు, సంప్రతింపులు

ఢిల్లీ, జూన్ 2: వేవెలుప్రభువు ఇంకి యాకు రాగానే ఏమి చేస్తాడనేవిషయమై చాలా ఊహలు, వదంతులు ప్రబలియున్నవి. స్థూలంగా, బాహుళ్యంగా తన సంకల్పాభిప్రాయమును వెల్లడిస్తూ ఒక ప్రకటన ముందుగా చేస్తాడు. మంగళవారంనాడు తన కార్యవర్గసభ్యులతో సంప్రతిస్తాడు. ఈ సంప్రతింపుల పర్యవసానమును లండనులోని బ్రిటిష్ అధికారులకు నివేదిస్తాడు. అటుపిమ్మట అనధికార ప్రముఖులతో చర్చిస్తాడు. చేయదలచిన కొత్త ఏర్పాటులను నిర్ధారణగా ప్రకటించుటకు ఒకటి రెండువారాలు పట్టవచ్చును.

జెయిళ్లనుండి విడుదలయ్యిన కాంగ్రెసు నాయకులతోను ముస్లీలీగు నాయకులతోను ఇతర పార్టీ నాయకులతోను సంప్రతిస్తాడు. ఇంకా జెయిలులోనే ఉన్న కాంగ్రెసునాయకుల అభిప్రాయములను ఏవిధంగా తెలిసికొంటారో బోధపడుటలేదు. వారు నిర్బంధవాసంలోనుండి విడుదలచేస్తేనే గాని తమ అభిప్రాయమును తెలియజేయజాలమనెదరు.

అరబ్బీ రాజ్యసమితి కృషికి అమెరికా ప్రభుత్వ ఆమోదం

విదేశశాఖ సహాయమంత్రి ఫిలిప్స్ అభిభాషణ

[అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్]

న్యూయార్కు, జూన్ 3: ప్రస్తుతం అమెరికన్ ప్రభుత్వ విదేశాంగశాఖలో ప్రత్యేక సహాయ మంత్రిగా పనిచేస్తున్న విలియం ఫిలిప్స్ అరబ్బీ వ్యవహార సంఘంవారి విందు సందర్భంలో గతరాత్రి ప్రసంగిస్తూ, అరబ్బీ రాజ్యాల స్వాతంత్ర్య సాధనకై కంకణం కట్టుకున్న అరబ్‌రాజ్య సమితిని అమెరికా ప్రభుత్వం బలపరుస్తుందని, ఆ సమితి అభ్యున్నతిని ప్రోత్సహిస్తుందనీ స్పష్టపరిచాడు.

ఇరాక్ రీజెంట్ అబ్దుల్ ఇలా రా కుమారుడుకూడా ఈవిందుకు వేంచేశాడు. ఇటీవలే ఏర్పడిన అరబ్బీరాజ్య సమితిని అమెరికా అధికారపూర్వకంగా ఇప్పుడు ప్రప్రథమంగా గుర్తించిందన్నమాట.

"గతకాలంలో చర్యలుజరిపి సిరియా, లెబనాన్ల సమస్యను పరిష్కరించడం అవసరం", అని సోవియెట్ రష్యా మిగతా నాల్గు రాజ్యాలనూ కోరినమీదట విలియం ఫిలిప్స్ ఈవిధంగా ప్రకటించడం గమనార్హమైన విషయమే.

విలియం ఫిలిప్స్ ఇలాకూడా ప్రసంగించాడు, "తమ స్వాతంత్ర్యాన్ని తాము పునః స్థాపించుకోవాలని, ప్రపంచ వ్యవహారాలలో తమకు అర్హమైన స్థానాన్ని ఆక్రమించి తమ పాత్రను తాము నిర్వహించాలనీ అరబ్బీ ప్రజలుకాంక్షించారు. ఈ కారణంవల్లనే గత మహాసంగ్రామంలో టర్కీ సామ్రాజ్యంనుంచి విడిపోయి స్వాతంత్ర్యాన్ని పొందాలనే ఉద్దేశంతో అరబ్బీ జాతులు అమోఘ ధైర్య సాహసాలను ప్రదర్శించి పోరాడినవి. ఇది నిర్వివాదాంశం. ఈసత్యం కల్పంతోనే అరబ్బీ రాజ్య సమితిని సైతం ఈనాడు స్థాపించుకున్నారు. అరబ్బీ రాజ్యాల పరస్పర సహాయాభివృద్ధి కృషిని మేము అభినందిస్తున్నాము. వివిధ అరబ్బీ రాజ్యాల స్నేహ సంబంధాలు స్వీయ క్షేమానికే గాక, మిత్రరాజ్యమహత్తర కార్యనిర్వహణంలో కూడా సహాయపడగలవని మా ఆశ..... సమీప ప్రాచ్యరాజ్యాలన్నిటితో విమాన మార్గాలు ఏర్పాటుచేయడానికీ, సరాసరిగా రేడియో, టెలిగ్రాఫ్ సౌకర్యాలు కలిగించడానికి మేము పథకం వేశాము. ఈ సౌకర్యాల కారణంగా అమెరికానుంచి ప్రముఖ అరబ్బీ నగరాలకు 48 గంటలకు తక్కువ వ్యవధిలో చేరడానికి వీలవుతుంది.

రష్యాకు స్థానం?

(యునైటెడ్ ప్రెస్)

లండన్, జూన్ 3: పాశ్చాత్య ప్రభుత్వాలు ముఖ్యంగా బ్రిటను అరబ్బీ రాజ్యాలను కేవలం తమ ప్రాబల్య వధగణాలగానే భావించడానికి రష్యా అంగీకరించదు. సిరియా, లెబనాన్ల సమస్యా పరిష్కారానికై జరిగే చర్చలలో రష్యా, చైనాలనుకూడా కలుపుకోవడం అవసరమని రష్యన్ ప్రభుత్వం చేసిన సూచన తాత్పర్యం ఇదేనని లండన్ రాజకీయ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ఈ సమస్యనుగురించి ఇప్పటివరకూ సుఖావంగావున్న కమ్యూనిస్టు పత్రిక "డెయిలీ వర్కర్" సిరియా, లెబనాన్లకు స్వాతంత్ర్యం ఇవ్వడం అవసరమని ఖండితంగా వాదిస్తూ ఒక సంపాదకీయ వ్యాసం వ్రాసింది. ఈ సంపాదకీయంలోని ముఖ్య విషయాలు: "అరబ్బీ రాజ్యాల విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం ఇప్పటివరకూ అవలంబించిన విధానాన్ని పూర్తిగా మార్చివేయాలి. సిరియా, లెబనాన్లలో మాత్రమే ఇట్టి రక్తపాతం తొలిసారిగా సంభవించలేదు. ఈ సంఘటనకు కొన్ని వారాల క్రితమే ఆల్జీరియాలోకూడా ఫ్రెంచి అధికారులు కొన్ని వేలమంది ప్రజలపై విమానదాడులు జరిపి, మరఫిరంగి కాల్పులు సాగించారు. సిరియా, లెబనాన్ ప్రజల స్వాతంత్ర్యహక్కును ఎవరూ కాదనడానికి వీల్లేదు. దాన్ని ఫ్రాన్సు ఇదివరకు గుర్తించి హామీ ఇవ్వనంకూడా జరిగింది. ఇట్టి పరిస్థితులలో ఈ తేలిపోని బేరాలెందుకు? ఇష్టం లేనట్లు ప్రవర్తించడమెందుకు?"

'జపాన్ త్వరలో అమెరికాను బేషరతుగా లొంగతీస్తుంది'

టోకియో రేడియో ప్రచారకుని పగటికల

న్యూయార్క్, జూన్ 3: జపాన్‌కు త్వరలోనే అమెరికా బేషరతుగా లొంగేటట్లు చేయగల స్థితికి జపాన్ వస్తుందనీ, అమెరికన్ నగరాలను ధ్వంసం చేయాలనిగానీ, అమెరికన్లను దాస్యంలో ఉంచాలనిగానీ, బహిష్కృతం చేయాలనిగానీ తమ కేమీ లేదనీ టోక్యో రేడియో ప్రచారకుడు ఇసామూఇనోయీ ప్రకటించాడు.

అమెరికన్లు ఇవ్వాళే మిండెనావ్ దీవి దక్షిణభాగంలో మరొకవోట దిగారు.

చైనాసేనల పురోగమనంవల్ల ఇండోచైనా, సయాంలకు భూమిమీదుగానల జపాన్ సరఫరా మార్గానికి విఘాతభయం అధికమౌతోంది. చైనాసేనలు చాలా పట్నాలను వశపర్చుకొంటున్నాయి. దక్షిణచైనాలో జపాన్‌వారి బలగం ఇంకా చెప్పుకోదగినంత ఉన్నప్పటికీ అవి తిరోగమించడం ఇంకెంతోకాలం పట్టదని అనుకొంటున్నారు.

బ్రిటిష్ కమ్యూనిస్టు పక్ష విశ్వాసం

కార్యదర్శి పాలిట్ ప్రకటన

లండన్, జూన్ 4: జపానుపై శీఘ్ర విజయాన్ని సాధించడానికి బ్రిటిష్ కమ్యూనిస్టు పక్షం స్థిరసంకల్పంతో శక్తికొద్దీ పనిచేస్తుందని పార్టీ కార్యదర్శి హారీపాలిట్ "కన్సర్వేటివ్" పత్రిక "డెయిలీ మెయిల్"లో ఒక వ్యాసం వ్రాశాడు. ఇతను ఈవ్యాసంలో ఇలా కూడా తెలియజేస్తున్నారు: "భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చినట్లయితే, జపానుపై జరుగుతున్న యుద్ధంలో అనేక నెలల ముందుగా విజయాన్ని సాధించడానికి సాధ్యపడుతుందని బ్రిటిష్ కమ్యూనిస్టు పక్షం విశ్వసిస్తున్నది.

"మనం తిరిగి 1939 నాటి దారిద్ర్యప్రపంచానికే, పాతదారిద్ర్యబ్రిటనుకే చేరాలని వీరు కోరుకున్నారా? లేక ఫాసిజమును జయించిన కొత్త బ్రిటనును ఏర్పాటు చేసుకోవాలనివాంఛిస్తున్నారా? మన నిర్వహణ సామర్థ్యంద్వారా మనం కొత్తఇళ్లను, పుష్టికరమైన ఆహారాన్ని, మంచిదుస్తులను ఏర్పాటు చేసుకోగలం. వివిధ మిత్రరాజ్యాలమధ్య ముఖ్యంగా బ్రిటను, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, రాష్ట్రాలమధ్య అంతర్జాతీయ ఆర్థిక సహకారవిధానాన్ని నూతన పథంలో ఏర్పాటు చేసుకోగలం."

పాలిట్ వ్యాసం సంపాదకీయ పుటలో అచ్చుఅయింది. ప్రతిపక్షంవారి తరఫున ఈ పత్రిక ఒక్కొక్కవ్యాసం వేస్తున్నది. ఇది నాల్గోవ్యాసం.

వడ్లగింజలో బియ్యపుగింజ!

వేవెల్ చేసే ప్రతిపాదనలవైఖరి: రెనాల్డ్స్ న్యూస్ ప్రకటన

లండన్, జూన్ 2: "భారతప్రజాప్రతినిధులకు నిజంగా రాజ్యాధికారం ఇచ్చే ఉద్దేశం లేశమైనా టోరీలకున్నదనుకుంటానికి ఆస్కారం లేకుండా ఉన్నది. మరేవిధంగా సహకారం ఆశించినా భారతనాయకులు కాదంటారు." అని రెయ్‌నాల్డ్స్ న్యూస్ రాజకీయ విలేఖరి లార్డు వేవెల్ కొత్తప్రస్తావాన్నిగురించి వ్రాసున్నాడు. "వేవెల్ సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌తో చాలాసేపు మాట్లాడాడు. కాని క్రిప్స్ చెప్పిన ఆలోచనలు చర్చిల్ తృణీకరించాడు. లేబర్‌పార్టీ మంత్రులు మంత్రివర్గంలోంచి ఈవల పడగానే కొత్త సూచనలు అంగీకరించాడు. వాటిని ఇలా ఊహిస్తున్నాను. (1) భారతరాజకీయ పక్షాల నాయకులను చేర్చుకునేలాగు ప్రభుత్వాన్ని ఏదోవిధంగా వృద్ధిచేయడము. (2) వేవెల్ ప్రస్తావనను అంగీకరించే మరతున జైళ్లలోని కాంగ్రెసుప్రభృతులను విడిచిపెట్టవలసివస్తుంది."

అయితే యీ కొత్తప్రస్తావనగురించి కాంగ్రెసునాయకులు చర్చించుకొనే సావకాశం కలిగిస్తారేమో తెలియకున్నది. వేవెల్ గాంధీజీని కలుసుకోవచ్చును.

లేబర్‌పార్టీ నెగ్గి దొరతనం చేబట్టినే ఇండియా ఆఫీసును రద్దుచేసి సదరు కార్యవ్యవహారాన్ని డొమినియన్స్ ఆఫీసుపరం చేస్తామని ఎర్నెస్టు బెవిన్ లేబర్‌పార్టి మహాసభలో ప్రకటించిన తర్వాత ఇండియా ఆఫీసు పాత కాపులు ఒకటేసుఘాటన పడుకున్నారు.

సిరియా అశాంతికి ఫ్రాన్సుకుట్ర

లిఖితపూర్వక నిదర్శనాలు వున్నవని సిరియా మంత్రి ప్రకటన

విచారణసంఘం నియమించండని సూచన

డెమాస్కస్, జూన్ 3: అరబ్బీ రాజ్యసమితి సమావేశం ఈపుడు రాజధాని కెయిరోనగరంలో 4 వ తేదీన ప్రారంభం కాబోతున్నది. ఈ సమయంలో సిరియన్ విదేశాంగమంత్రి మార్టామ్‌జే, డీగాల్ ఆరోపణలకు సమాధానంగా ఈ కిందిప్రకటన చేశాడు:

"ఫ్రాన్సు సిరియాలమధ్యవున్న సత్సంబంధాలన్నిటికీ ఇప్పుడు స్వస్తిచెప్పినట్లే సిరియా, లెబనాన్ల సమస్య విషయంగా పరిణమించడానికి బ్రిటిషు ఏజెంట్లే కారకులని జనరల్ డీగాల్ ఆరోపించాడు. సిరియన్ ప్రజలు ఫ్రెంచి రక్షణస్థానాలపై బాదులు జరిపారనికూడా డీగాల్ అభియోగం తెచ్చాడు. ఇష్టంవచ్చిన అంతర్జాతీయ విచారణసంఘాన్ని నియమించి ఈ ఫ్రెంచి ఆరోపణ సత్యాసత్యాలను గమనించవలసిందని కోరుతున్నాను. ఈ విచారణసంఘంలో సభ్యులున్నప్పటికీ వారంలరూ ఏ ఫ్రెంచి రక్షణస్థానంపైనా ఒక సిరియన్ తుపాకి సుండైనా తగలలేదని తీర్పు చెబుతారు. ఫ్రెంచివారు అదనపు సేనలను తెచ్చినట్లయితే, చిక్కువస్తుందిసుమా అని గతమాసంలో మేము అనేసార్లు హెచ్చరిక చేసివున్నాము. ఫ్రెంచివారితో మాకు ఏర్పడిన భేదభావాలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోడానికి బ్రిటిషుప్రభుత్వం ఇచ్చిన సలహాలను శక్తికొద్దీ పాటించాము. సిరియాలో అశాంతిని లేవదీయడానికి ఫ్రెంచివారు కుట్రపన్నుతున్నారనే విషయాన్ని బుజువు చేయడానికి, మే 20, 26-వ తేదీలుగల కొన్ని కాగితాలుసైతం మావద్ద వున్నవి. తాముపన్నిన కుట్రను కప్పిపుచ్చడానికే డీగాల్ ఈవిధమైన ప్రకటన చేశాడు. ఇటీవల జరిగిన కాల్పులలో డెమాస్కస్ నగరంలోనే 400 మంది సిరియనులు మరణించారు; 100 మంది కనబడడంలేదు. వీరూ బహుశా మరణించే వుంటారు, 500 మంది గాయపడ్డారు."

రష్యాప్రతినిధి వాపసు

సాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 3: రష్యా ప్రతినిధిదళ ముఖ్యుల్లో ఒకడు సాబాలేవ్‌ను హఠాత్తుగా మాస్కో వచ్చివేయమని కబురువచ్చింది. ఎందుకై యుంటుందో? ఎందువల్లనో అవి లోకభద్రతా సమావేశంలో చర్చితులౌతున్నారు.

పంచరాజ్యకూటంవారు రచించిన యాల్టా సూత్రాన్వయాన్ని మాస్కోవారు నిరాకరించినప్పుడే సాబాలేవ్‌ను వాపసు వచ్చేయమని ఉత్తరువు అయినట్లు అనుకుంటున్నారు. పంచరాజ్యకూటంలో సాబాలేవ్ రష్యా ప్రతినిధిగా ఉండేవాడు.

సాబాలేవ్ శుక్రవారంనాడు వెళ్లిపోయాడని రష్యా ప్రతినిధిదళంవాడు ఒకడు చెప్పాడు. కాని యిలా యెందుకు ఉత్తరువు జారీ అయినదీ చెప్పక పోయాడు. పైన పేర్కొన్న యాల్టా సూత్రాయి దాతయారుచేయటంలో పాల్గొన్నందున ఇతడు వెళ్లిపోవలసి వచ్చిందేమో తెలియదు. భద్రతాసమితిలో అగ్రపంచకపీఠాలో అధికారాన్ని యీ ముసాయిదాలో పల్చన పడేయటం మాస్కోకు అనిష్టం అయినట్లుంది.

ఒకినావాలో పరిస్థితి చాలా విషమంగా ఉన్నదనీ, అమెరికన్లు తూర్పు కోస్తాను ముట్టడించడానికి ప్రయత్నించారనీ, షుహీ, నాహ, యోగేలలో వారు ప్రవేశించారనీ, టోక్యో రేడియోలో చెప్పారు.

స్వాతంత్ర్య ప్రదానషరతుపైమాత్రమే పదవీ స్వీకారం

సిరియానుంచి ఫ్రెంచిసేనల ఖాళీ

డెమాస్కస్, జూన్ 3: సిరియన్ పట్టణాలలోవున్న ఫ్రెంచిసేనలు, వారి కుటుంబాలు బ్రిటిష్‌వారి రక్షణకింద ఆయా పట్టణాలను ఖాళీ చేస్తున్నవని రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు. డెమాస్కస్‌లోని ఫ్రెంచిసేనలు ప్రధాన రహదార్ల పైగా గాక, చిన్న రస్తాల వెంట పడుకుని తరలి పోతున్నది. సిరియాని ఫ్రెంచి పౌరులందరినీ కూడా బహుశా ఖాళీచేయవచ్చును.

మిత్రసేనలు ఇరాన్‌నుంచి త్వరలో పోవచ్చు

లండన్, జూన్ 3: ఇరాన్‌లోవున్న మిత్రసేనలన్నీ త్వరగా ఖాళీచేసి పోవచ్చునని తాను ఆశిస్తున్నట్లు పర్షియన్ ప్రధాని ప్రకటిస్తున్నాడు.

హరికృష్ణ మెహతాబ్ ప్రశ్నలు: మహాత్ముని సమాధానాలు

పంచగని, జూన్ 3: దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిగూర్చి మూడురోజులుగా మహాత్మాగాంధీగారితో చర్చలు సాగించిన కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యుడు శ్రీ హరికృష్ణ మెహతాబ్‌గారు రాజకీయ సమస్యల విషయమై మహాత్ముని వైఖరి తెలిపే యీ క్రింది వ్రాతపూర్వకమైన సమాధానాలను ప్రచురిస్తున్నారు.

ఈ అభిప్రాయాలు తన స్వంత అభిప్రాయాలే గాని అధికార పూర్వకమైన అభిప్రాయం మాత్రం కాదనే పీఠికతో గాంధీగారు ప్రశ్నలకు సమాధానం వెబ్పారట.

ప్రశ్న:- 1939 సంవత్సరంలో యుద్ధప్రయత్నం విషయంగూర్చి కాంగ్రెసు అవలంబించిన వైఖరి యిపుడు మార్చుకునేందుకు దేశపరిస్థితులేమైనా మారియున్నవని మీరు భావించుచున్నారా? అలా మార్పులేదని మీరు తలచేట్టయితే ప్రస్తుత సందర్భాలలో కాంగ్రెసువారు మళ్లీ మంత్రివర్గాలకు వెళ్లకూడదని యేకచా మీ అభిప్రాయం.

ప్రత్యుత్తరం:- మనమిపుడు పరిశీలించవలసిన 1942 సంలోగా కాంగ్రెసు వైఖరిగాని 1939 సంలో యుంటిన వైఖరి కాదు. నేను ఎరిగియున్నంతవరకు కొన్ని మరతులు తృప్తిపరిచేట్టయితే యుద్ధప్రయత్నాలకుకాంగ్రెసు సహాయపడటానికి 1942 సంలోగా అంగీకరించెను. ఇపుడు మంత్రిపదవులకుకాంగ్రెసు స్వీకరించేయెడల అందుకు కొత్తగా మరతులు తెలుపవచ్చును. స్వాతంత్ర్య ప్రదానమనే ముఖ్య మరతుమీద మంత్రిపదవీ స్వీకరణము ఆధారపడవలెను.

ప్రశ్న:—ఇపుడు దేశంలో శాసనోల్లంఘనములేదు. దానికి బదులు మీరొక సమగ్రమైన నిర్మాణ కార్యక్రమ విధానమును దేశానికి తెలిపియున్నారు. జనసామాన్యము నెదుర్కొనుచున్న అత్యవసరమైన పలు సమస్యలను శాంతియుతముగా పరిష్కరించుకోవలెనని మీకార్యక్రమమున తెలిపియున్నారు. దొంగవ్యాపారం జరుగనీయకుండా అక్రమ లాభాల పద్ధతి అరికట్టడానికిని స్వదేశీవస్తువులవ్యాపారాన్ని ప్రోత్సాహిస్తూ విదేశీయసరకు దిగుమతులను అణచటానికిని యత్నించవచ్చునని పై నిర్వచనంవల్ల అర్థం చేయవచ్చునా?

బ॥ నిర్మాణ కార్యక్రమంగూర్చి నాకున్న అభిప్రాయాలను మీరు సరిగా గ్రహించలేదు. అది చాలా విపులమైనది. నిర్మాణ కార్యం జరుగుటకుముందు అక్రమలాభాలు, విదేశవస్తువుల దిగుమతి దొంగవ్యాపారం అరికట్టడం జరుగవలెను. ఈ పనులు నిర్మాణ కార్యక్రమంలో చేరిన పనులు కాకపోయిననూ స్వదేశ ఉద్యమం సాగటానికి అట్టి కార్యాలు జరగడం అవశ్యకం.

ప్రశ్న॥ నిర్మాణ కార్యవిధానము కొనసాగించే విషయంలో యితర పార్టీల సహాయ్య సహకారములు పొందమని కాంగ్రె

(2 వ పేజీ చూడుడు)

11-వ నేషనల్ ఇండస్ట్రియల్ యెగ్జిబిషన్ (రిజిస్టర్డు)

ట్రంకురోడు, నెల్లూరు.

20—6—45 మొదలు 29—7—45 వరకు.

పరిశ్రమలు - చేతిపనులు - వినోదములు - స్టాల్సు మితముగా వున్నవి.

త్వరపడుడు.

ప్రొప్రైటరుకు ఎస్. నూరుద్దీన్, మేనేజింగు ప్రొప్రయిటరు.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా రోజుకొకటి పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ బ॥ దశమి 1945 సం॥ జూన్ 5 మంగళవారం

సం॥ దశ రా 10-43 ఉభా ప 2-46 వర్జ్యం రా 1-5 మొ 3-28 కు.

బ॥ ఏకాదశి జూన్ 6 బుధవారం

బ॥ ఏకా రా 8-5 రేప ప 12-9 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ బ॥ దశమి మంగళవారము

బ్రిటన్ బాకీ

ఈ యుద్ధమువల్ల బ్రిటన్ భారత దేశమునకు విపరీతముగ బాకీపడిపోయినది. బ్రిటిషు సామ్రాజ్య రక్షణకు భారతీయ సైనికులు చేసిన త్యాగం అమూల్యం భారత దేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమును ఇచ్చివేయుట ద్వారా అయినా బ్రిటను ఈ బాకీని తీర్చుకోలేదు.

ఇక బ్రిటనుకు సప్లయి చేసిన యుద్ధపరికరములకుగాను భారత దేశమునకు బ్రిటన్ దాదాపు 14,000 కోట్ల రూపాయిలు బాకీ పడినది 1945 మార్చి 30 వ తేదీ నాటికే ప్రభుత్వ లెక్కలను బట్టి బ్రిటను బాకీ 1,363 కోట్ల రూపాయిలని తేలినది. జపాను యుద్ధం ముగిసిపోయేనాటికి ఈబాకీ ఇంకా పెరిగి పోవచ్చును. ఈ లోపున బ్రిటను కొంత అయినా చెల్లు వేస్తుందని అభిప్రాయపడేందుకు ఇంతవరకూఏమీఆధారాలు లేవు.

యుద్ధానికి పూర్వం భారత దేశం బ్రిటనుకు 396.50 కోట్ల రూపాయిలు చెల్లించవలసిఉన్నది. చెల్లువేయ వీలుగాని 14 కోట్ల రూపాయిల పదు మినహాయించితే మిగిలిన బాకీ అంతా చుప్తాగా తీరిపోయింది. యూరప్ యుద్ధం ప్రారంభమైన నాటినుంచి ఈ మేలో ముగిసిననాటికి భారత దేశము, సర్ జెర్మీరెయిస్మన్ బ్రిటిషు ప్రభుత్వముతో గావించుకొన్న బడంబడికను అనుసరించి, 1,197 కోట్ల రూపాయిల రక్షణ వ్యయమును భరించింది. సాధారణ పరిస్థితులలో అయితే భారత దేశ రక్షణవ్యయం ఈ ఆరు సంవత్సరములమొత్తంమీద 277 కోట్ల రూపాయిలనుమించి ఉండేదికాదు.

వాస్తవానికి యూరపు యుద్ధ వ్యయమును భారతప్రభుత్వం భరించనవసరంలేదు. కాని 1939 నుంచీ 1941 ఆఖరున జపాను యుద్ధం ప్రారంభమైన నాటికి భారతదేశ రక్షణ వ్యయం 54.39 కోట్ల రూపాయలు పెరిగింది. జపాను యుద్ధం ప్రారంభమైన మరుసంవత్సరం 1942-43 లో గత సంవత్సరపు సైనికవ్యయానికి రెట్టింపు అయినది.

భారతదేశమే స్వతంత్ర దేశమై ఉండిన ఇంతటి విపరీత సైనిక వ్యయమును భరించ నవసరము ఉండేదేకాదు. వ్యవహారములు భారత-బ్రిటిషు ప్రభుత్వముల మధ్య ఇంత రహస్యముగా జరుగనలసిన అవసరమున్నూ ఉండేది కాదు. 1939 లో యుద్ధం ప్రారంభమైనప్పుడు జరిగిన ఆర్థిక ఒడంబడిక షరతులు ఇంత సరకూ ప్రకటింపబడక పోవడం ఆశ్చర్యకరమైనది. అంతేగాదు. రక్షణ వ్యయపంపకము వివరములు, ఫలితం ప్రభుత్వం భరించనవలసి వచ్చిన ఖర్చు తెలుసుకోవాలి అంటే బ్రిటను సైనికబలం ఇండియాలో ఎంతవున్నదీ, విదేశాలలో భారత సైనిక దళములు ఎన్ని ఉన్నవీ, ఇత్యాది అవసర వివరములున్నూ ఇంతవరకు స్పష్టంగా ప్రకటింపబడలేదు.

బాకీ ఈ విధంగా పెరిగిపోతూ ఉన్నప్పుడుఋణగ్రస్తుడు ఏవిధంగా ఈ బాకీని తీర్చుకోగలడు? ఇందుకు తగ్గ హామీ ఏమి ఉంది? అనే విషయమునైనా భారత ప్రభుత్వం ఆలోచించలేదు. అమెరికా ప్రభుత్వం అద్భుతంగా సాగించిన అరువు కవులు విధానమునైనా భారత ప్రభుత్వం అనుసరించలేదు. కనుకనే తీరా బాకీ పరిష్కారం కావలసిన స్థితి వచ్చేసరికి, అడుగడుక్కీ పేచీలు బయలుదేరుతూ ఉన్నవి. ఈబాకీ చెల్లుబడి కాకపోతేభారతప్రభుత్వ ఆర్థిక స్థితి ఎలావుంటుందో ఊహకైనా అందుబాటులో లేదు.

స్టెర్లింగ్ నిలువల హామీగా 1118 కోట్ల రూపాయిలకు నోట్లు జారీచేసింది. ఖర్చు తగ్గినందువల్ల చలామణిలో ఉన్న 600 కోట్ల రూపాయలను తగ్గించితే ఇంకా 600 కోట్లు చలామణిలో ఉండవలసి ఉంటుంది.

భారత ప్రజకు 833 కోట్ల రూపాయిలు బాకీ ఉన్నది. ఈ బాకీని ఈ ఋణం చెల్లించ నవసరం లేకపోవచ్చును. కాని, యుద్ధానంతరం కూడా యుద్ధం జరుగుతూ ఉండగా వచ్చినంత ఆదాయం రాకపోవచ్చును. యుద్ధవ్యయాన్ని తట్టుకునేందుకు వేసిన కొత్తపన్నులను కొన్నింటినైనా తగ్గించితేగాని సామాన్య ప్రజల కొనుగోలుశక్తి హెచ్చుకానేరదు. అది జరుగనంత కాలమూ భారత పరిశ్రమలు అభివృద్ధి కాజాలవు. దేశ ఆర్థిక వ్యవస్థ యుద్ధం పూర్తికాగానే తారుమారుకాకుండా ఉండాలి అంటే ఈ సమస్యలు సంతృప్తికరంగా పరిష్కారం అయితీరాలి.

బ్రిటిషు ప్రభుత్వవర్గాలు కానీ, పారిశ్రామిక వర్గాలుకానీ, సంతృప్తికరమగు, న్యాయసమ్మతమగు పరిష్కారమునకు సుముఖులుగా ఉన్నట్లుతోచదు. ప్రస్తుతంబ్రిటిష్ వర్గాలు తలంచుచున్నట్లు వాడుక వస్తువుల సప్లయి చేయుటద్వారా ఈ బాకీని తీర్చదలచినా మొత్తం ఏడాదికి 75 కోట్ల రూపాయిల విలువ గల వస్తువులకన్నా భారత దేశం బ్రిటనునుంచి దిగుమతి చేసుకోనవసరం లేదు. పైగా అయిదు సంవత్సరములలో భారత దేశం పారిశ్రామిక వస్తువుల విషయంలో స్వయంపోషకం కావాలని ప్రభుత్వమూ,పారిశ్రామికులు కూడా వాంఛించుతూ వున్నారు. ఈ అయిదేండ్లలోనూ బ్రిటను 375 కోట్ల బాకీని చెల్లు వేయవచ్చును. రిజర్వుబ్యాంకు కొన్న 633 కోట్ల స్టెర్లింగ్‌నూ వెంటనే చెల్లువేయ నవసరంలేదు. అప్పటికీ 255 కోట్ల రూపాయిలు బ్రిటను భారత దేశానికి ఇచ్చుకోవలసి వుంటుంది. బ్రిటన్ ఈ మొత్తమును డాలరుల క్రిందకు మార్చి అమెరికా వస్తువులను కొనుక్కొన భారతీయులకు వీలుచేయవలసిందన్న పారిశ్రామికుల కోర్కెలను అధికారవర్గాలు మన్నించలేదు.

ఈ స్థితిలో భారత ప్రభుత్వంపై అధిక బాధ్యత ఉన్నది. స్టెర్లింగ్ నిలవల పూర్తి కథను బహిరంగంచేసి ఆ బాకీని రాబట్టుటకు ఏమి ఏర్పాట్లుచేసినారో వివరించి ప్రజలలో ప్రబలుతూ వున్న అపోహలను తొలగించవలసివున్నది. ఇందుకు అధికారులు వెంటనే అవసరమైన చర్య తీసుకుంటారా?

ఒరిస్సా ఆంధ్రులు

ఒరిస్సా ఆంధ్రులస్థితి నానాటికీ అధ్వాన్నమవుతూ ఉన్నది. రాజ్యాంగ వ్యవహారములందు ప్రత్యేక రక్షణలు అంటూ ఏమీ లేకపోగా కనీసం సామాన్య పౌరహక్కులవిషయంలోగానీ, విద్యా, సంస్కృతి విషయములలోగాని, కనీసపు రక్షణనైనా రాష్ట్రప్రభుత్వం ఇవ్వలేకపోతూ ఉన్నది. ఆంధ్ర బాలబాలికలకు మాతృభాషలో విద్యాభ్యాసమునకు అవకాశములు లేవు. ఇందు విషయమై ఆంధ్రమహా సభాధ్యక్షులు సర్ విజయాగారు వెనుక మంత్రివర్గం ఉండగా ప్రధానమంత్రిని దర్శించి నివేదికను సమర్పించినారు. అందువల్ల ఫలితములేమీ కలుగలేదు. విద్యావిషయంలో ఉన్న ఇబ్బందులు ఏమీ తొలగలేదు. అవన్నీ అలా ఉండగా ఇప్పుడు అన్యరాష్ట్రీయులకు డామిసైలు సర్టిఫికెట్సు ఇచ్చే విషయంలో ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి నిబంధనలను అమలు జరుప ఆలోచించుతూ ఉన్నట్లు కనిపిస్తుంది.

రెండు సంవత్సరాల క్రితం ఈ విషయమై విచారణ జరిపి నివేదించుటకు ఏర్పడిన కమిటీ నివేదికను తయారుచేసి 50 సంవత్సరములు ఒరిస్సారాష్ట్రంలో నివసించినవారికే ఈ సర్టిఫికెట్లు ఇవ్వవలసిందని సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది. అన్యరాష్ట్రీయులందరి సమష్టి ప్రాతికూల్యమును నిర్లక్షించి కమిటీచేసిన ఈ సిఫార్సును రాష్ట్రప్రభుత్వం ఆమోదించుటవల్ల చాలా విషమ పరిస్థితులు ఏర్పడుతవి. ఒరిస్సా ఆంధ్ర మహాసభ కార్యదర్శి వామనమూర్తిగారు ప్రకటించినట్లు ప్రభుత్వంవారు ఈ సిఫార్సును ఆమోదించిన ఆరాష్ట్రమున ఆంధ్రులు నివసించుట కష్టం అవుతుంది.

ఒరిస్సా కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ మెహతబ్ గారు రాష్ట్రమందలి అల్పసంఖ్యాకుల యెడ ప్రభుత్వ మనుసరింపదగు విధానమును విస్పష్టము చేసిరి. మూబరంపురం విలేఖరి అడిగిన ప్రశ్నకు వారొసగిన ఈ సమాధానమును రాష్ట్ర అధికారులు పాటింతురా?

"రాష్ట్రీయ ప్రభుత్వాలు అందరినీ ఒకే మోస్తరుగా చూడాలి. ఒరిస్సాలోని ఆంధ్రులు, బెంగాలీలు ఆంధ్రులవంటివారే. వారికి అన్ని విషయాలలోనూ సమానహక్కు లుండాలి... ఏ విధంగా ఆలోచించినా ఆంధ్రులను, బెంగాలీలను డామిసైలు సర్టిఫికేటు అడగడంలో అర్థం లేదు."

ఏరాష్ట్రంవారైనా తమరాష్ట్రంలోని అన్యరాష్ట్రీయులయెడ అనుసరింప తగ్గ ధోరణి ఇదొక్కటే. అలాగాక దక్షిణాఫ్రికాలో వలె స్థానిక ప్రభుత్వం అచటి భారతీయుల చూస్తూవున్నట్లే ఒరిస్సా ప్రభుత్వం ఆంధ్రులను చూస్తే రాష్ట్రాభ్యుదయానికీ, రాష్ట్ర శాంతికి భంగం కలక్క తప్పదు.

రాష్ట్రాన్ని ఏర్పాటుచేసేటప్పుడు అల్పసంఖ్యాకుల హక్కుల రక్షణ విషయంలో ఒరిస్సా కమిటీవారు ప్రదర్శించిన వైఖరి ఇప్పుడు ఏమైందో తెలియదు. పౌరహక్కులను అనుభవించుటలో ఎలాంటి వ్యత్యాసమూ ఉండరాదను ఆనాటి ఉదారభావములు ఈనాడు ఏమైనవి? మద్రాసు ప్రభుత్వం ప్రతీకారచర్య తీసుకొని ఒరిస్సా ప్రభుత్వం సక్రమంగా ప్రవర్తించులాగున చేయగలదా? లేక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ఆంధ్రప్రభుత్వం ఏర్పడేవరకూ ఆంధ్రులు ఇలా అవస్థల పాలు కావలసిందేనా?

స్వర్గీయ ఆదుర్తి రామారావుగారి సేవాధర్మం

నిష్కళంకమైన నిండుజీవనమును జీవించి తన సర్వస్వమును సంఘముయొక్క అభివృద్ధికై వినియోగించి శాశ్వతమైన ఉత్కృష్టదానములవలన నశేషకీర్తినిగడించుకొన్న ధర్మాత్ముడు రావుసాహెబు ఆదుర్తి రామారావుగారు.

బాల్యము

వీరు గోదావరి మండలములోని సుప్రసిద్ధ ప్రథమశాఖ బ్రాహ్మణ కుటుంబశ్రేణికి చెందిన శిష్టులు. జనకులు శ్రీ ఆదుర్తి విస్సంరాజు పంతులుగారు. జనని శ్రీమతి సుబ్బమ్మగారు. క్రీ. శ. 1865 సం॥మున రామచంద్రపురం తాలూకా పెదపల్ల గ్రామమున వీరి జననము.

బాల్యమున కాకినాడ పట్టణములోను రాజమహేంద్రవరములోను విద్యాభ్యాసమునర్చి వృత్తివిద్యకై చెన్నపురిజేరి అప్పటి సైదాపేటలోని వ్యవసాయకళాశాలలో ఉత్తీర్ణులయినారు.

బ్రహ్మచర్యవ్రతము

చిన్నవాటనే వివాహమై మూడు సంవత్సరములు గృహస్థాశ్రమము నడుపకమున్నే భార్యను గోల్పోయి, అంతతో నాయాశ్రమమును చాలించుకొని తదనంతరము యావజ్జీవమును బ్రహ్మచర్యమునే యనుసరించినాడు.

స్వతంత్ర వ్యాపారము

ఆ నాటినుండియు తనకేకదీక్షగా తాను నేర్చిన వ్యవసాయ శాస్త్ర విద్యను నిర్మాణ కార్యమునకు సంధించి తనకుగల ఉపజ్ఞ, సాహసము, ప్రజ్ఞా ప్రావీణ్యములను వుపయోగించి వ్యవసాయ విధానములందు ఎక్కని క్రొత్తపోకిళ్ల నవలంబించి అనుకూల ఫలితములను సాధింప జొచ్చెను. సేవకావృత్తి నిచ్ఛగింపనివాడై స్వేచ్ఛా ప్రయత్నముల కొంతకాలము గడిపెను. ఈయన మొదటినుండియు నిర్భయుడు, సాహసి, యుక్తిపరుడు. తానేది పూనినను దానిలో మేటియనిపించుకున్నాడు. చిల్లర సుప్తదానములు వీరెన్నియో చేసియుండిరి. చివరకు తమ ఐహిక సంపదలను పూర్తిగా విడచి నిర్మలాత్ముడై జీవనమును విశ్రమింప నిశ్చయించుకొన్నది మొదలు వీరు తమకుగల స్థిరచరాస్తులను విచ్చలవిడిగా స్థిరసంస్థలకై దానమొనర్ప ప్రారంభించిరి. ఇట్టి సంస్థలలో నొకటి శ్రీ॥ శ్రీ దినుమర్తి హనుమంతరావుగారిచే నిర్మింపబడి నిర్వహింపబడిన పిఠాపురి సత్యాగ్రహాశ్రమము. ఈ యాశ్రమము పక్క రామారావుగారు మూడు యకరముల భూమి కనుగ విరాళము నొసగియుండిరి. రెండవది ఆలమూరు గ్రామములోని హార్డింగు మిడిల్ స్కూలు, దీనికి రామారావుగారు ఒక స్థిరమైన ఎండోమెంటును ఏర్పరచిరి.

1919 వ సం॥ లో తూర్పుగోదావరి జిల్లా తాళ్లరేవువద్దనున్న సుమారు రూ. 40,000 ల విలువగల 160 యకరముల పరిమితిగల తమ లంకభూమిని యావత్తును బందరు జాతీయకళాశాలకు దానపట్టా వ్రాసియిచ్చిరి. ఈ స్థిరాస్తి సదరు కళాశాలకు శాశ్వతమైన మూలాధారములలోనొకటిగా నున్నది. రామారావుగారి యీ పట్టమొకటి జ్ఞాపకార్థము యీ కళాశాల మందిరములో నెలకొల్పబడియున్నది.

పైదానపట్టా వ్రాసిన శుభముహూర్తమునే (28-5-1919) రామారావుగారు తమ యావత్తునగదు ఆస్తినిన్నీ వీలునామా దానశాసనము వ్రాసి శుక్ల యజుశ్శాఖీయుల విద్యాభివృద్ధికొరకైన యుత్కృష్టదానమొనర్చిరి. ఇది మహాదానము. లక్షరూప్యములపైగా విలువగలదు. ఈదానమే రావుసాహేబు ఆదుర్తి రామారావు విద్యావర్ధక ధర్మసంస్థకు మూలకందము.

విశ్రామము

అన్నిపాశములను వదుల్చుకొని పరమానందముతో రామారావుగారు 1921-వ సంవత్సరమున కాశీక్షేత్రమందలి మానస సరోవర ఘట్టమున గురుకటాక్షమునందు గురువుల యాశ్రయమున నివాస మేర్పరచుకొని విశ్రమించిరి.

1930 సం॥రం అక్టోబరు 5-వ తేదీన రామారావుగారు తమ యాశ్రమమునే పవిత్ర గంగాతీరమున దివంగతులైరి.

రామారావుగారి జీవితసందేశము

రామారావుగారు నిరాడంబరుడైన కష్టజీవి. నిగర్వి. వీరిది చక్కని శిక్షణముగల నిర్మలజీవనము. ఆచరించినది బ్రహ్మచర్యము. ఆరోగ్యవిషయమున నీయన ప్రకృతి చికిత్సాభిమాని. మిక్కిలి ఉదార స్వభావముగలవాడు. దయార్ద్రహృదయుడు. మహా సాత్వికుడు. నిజమైన సాధువు. కళల యందును పరిశ్రమలయందును అమితాభిమానము కలిగి వాటి యభివృద్ధివలననే దేశసౌభాగ్యము చేకూరునని నమ్మి అట్టి సౌభాగ్యమునకు సాయపడిన కార్యశూరుడు. వ్యవహారము పట్ల ఘటనిపుణుడు. సర్వతోముఖముగా పూజింపబడిన వ్యవహర్త. శ్లాఘింపబడిన ఉద్యోగి. ప్రేమింపబడిన బంధువు, మిత్రుడు. అన్ని విధముల నాదర్శప్రాయుడు.

తన యావదాస్తిని సంఘము కొరకై ఒప్పగించి తన యంత్యక్రియలకైనను ఆ సొమ్మును ముట్ట నవసరములేదనిన్నీ, తన వద్ద మిగిలియున్న స్వల్పచిల్లర మొత్తమే అంతకు చాలునన్నీ వీలునామా శాసనములో వ్రాసి మరణసమయమునకు తనవద్ద 4 రూప్యములను మాత్రమే మిసుల్చుకొన్న మహాత్యాగి రామారావుగారు.

వీరి యుత్కృష్ట జీవనము ఆంధ్రదేశములోని శ్రీమంతులెల్లరకు మార్గదర్శకమైన జ్యోతియై వెలుగగల దనుటలో నతిశయోక్తిలేదు.

నాయకత్రయ సమావేశం:

స్టాలిను సుముఖత్వం

స్టాలినుతో అమెరికను ప్రతినిధి సంభాషణసవ్యంగానే సాగుతోంది

లండను, మే 28: నాయకత్రయ సమావేశానికి స్టాలిను సుముఖుడై యున్నాడని డెయిలీ మెయిలు పత్రిక న్యూయార్కు విలేఖరి వ్రాయుచున్నాడు:

అమెరికా ప్రెసిడెంటు ట్రూమాను గారి తరఫున రష్యాకు జెళ్లి హారీహాప్కిన్సుగారు స్టాలినుతో మాట్లాడుచున్నారు. మాస్కోకు వెళ్లగానే 90 నిమిషములసేపు స్టాలినుతో తొలిసంభాషణ జరిగిన తోడనే టెలిఫోనువ్వారా మాస్కోనుండి అమెరికాలోని ట్రూమానుగారితో హాప్కిన్సుగారు టెలిఫోను ద్వారా మాట్లాడిరి. స్టాలినుతో సంభాషించిన అంశములను తెలియజేశారు. ఈసంభాషణ జరిగినప్పుడు మోలటోవుగారున్నూ, అమెరికా హారీమనుగారున్నూ రష్యా వ్యవహారాలలో అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు చార్లెసు బోహ్లెనుగారున్నూ ఉన్నారు. యాల్టా సమావేశంలోను పెహరాను సమావేశంలోను వీరు హాజరైయుండిరి. ట్రూమాను గారి తరఫున లండనుకువెళ్లి అక్కడ చర్చిలు గారితో మాట్లాడుచుండిన జోసెఫ్ డేవిస్ గారు అక్కడ ఏమి మాట్లాడిరో తెలిసికొనుటకై ఆదివారం నాడు ట్రూమానుగారు వాషింగటను నగరంలో నే ఉన్నారు. మాస్కోలోనున్న హాప్కిన్సుగారికో మాట్లాడుటకు కూడా వాషింగటను నగరంలోనే మకాళ్లుచేసియుండిరి.

హాప్కిన్సుగారు రష్యాలోను, డేవిస్ గారు లండనులోను మాట్లాడుచున్న విషయము లేవనగా:- (1) నాయకత్రయ సమావేశము (2) పోలెండు సమస్య, ఆస్ట్రియా సమస్య, ట్రీస్టీ విషయం (3) శత్రువిధ్వంసమైనఅయిరోపాఖండ రాజ్యాలను పునరుద్ధరించుట యూరోపు యుద్ధనష్టపరిహారమును తిరిగి ఉద్ధరించుట (4) అయిరోపారాజ్యాలు ప్రజలకు ఆహార వస్తువులు మందులను సప్లయిచేయుట.

నాయకత్రయ సమావేశం ఏ తేదీని జరుగవలెనో ఆ నిర్ణయం స్టాలిను తన వీలుబట్టి చేయనచ్చునని చర్చిలుగారు ట్రూమానుగారు స్టాలినుకు ఆ విషయమును విడిచిపెట్టిరి. జూను 5 తేదీ మొదలు జూలై 5 తేదివరకు, యీ మధ్యకాలంలో ఎప్పుడైనను నాయకత్రయ సమావేశం జరుగనచ్చును కనుక, ఆ తేదీల మధ్యలో యితర పనులను వారు పెట్టుకోదలుచుకొనలేదు.

లండనులో జోసెఫ్ డేవిస్ గారు లండనులో బ్రిటిష్ ప్రధానితో మాట్లాడవలసిన విషయమును మాట్లాడుట ముగించిరి. లండనులో నున్న రష్యను రాయబారిద్వారకు కూడా వెళ్లారు.

డేవిస్ గారు అయిరోపా ఖండానికి విమానం మీద వెళ్లి అయిసెన్ హోవరుగారిని కలిసికొని మాట్లాడుతారు. అచటినుండి సరాసరి అమెరికాకు వెళ్లిపోతారు.

ఏలూరు కాలేజీ పాలకవర్గం

గోపాలరెడ్డి రంగాగార్లకు సభ్యత్వం

ఏలూరు జూన్ 2 ఏలూరు కాలేజీకి దానాలుచేసిన వారు నిన్న సమావేశమైనారు. నగరస్థులున్ను, తాలూకాలవారున్ను వచ్చారు. వర్తక ప్రముఖులు శ్రీ పోలిశెట్టి గోవిందరావుగారు 20 వేల రూపాయలు కాలేజీ కమిటీకి దానంచేసి గవర్నింగ్ బాడీ (పాలకవర్గం)లో శాశ్వతసభ్యులైనారు.

దాతలతరఫున పాలకవర్గానికి ఎన్నికలు జరిగినవి.

చదలవాడ చక్రధరరావు, కొత్తనూకసీతారామయ్య, ఉట్లా సుబ్బారావు, వంకినేని రాజగోపాల వేంకటరత్నం, ఉమ్మా సత్యనారాయణమూర్తి, మూల్వూరి రంగయ్య, డాక్టరు దుగ్గిరాల రాజశేఖరరావుగార్లు దాతలతరఫున ఎన్నుకోబడిరి. తాలూకాలవారి పక్షాన వట్టి పుల్లయ్య, పెదవలి అప్పారావు, వడ్లపట్ల మల్లికార్జునరావు, చలసాని ఆంజనేయులు, గాదం సెట్టి రామమోహన రావుగార్లు ఎన్నుకోబడిరి.

మ్యునిసిపల్ కౌన్సిల్‌వారు మోతే కృష్ణరావుగారిని ఎన్నుకున్నారు.

అనంతరం పాలకవర్గంవారు దామరాజు వేంకట్రాజుగారి అగ్రక్షతన సమావేశమైనారు. బెజవాడ గోపాలరెడ్డి, ఎస్. జి. రంగాగార్లను పాలకవర్గ సభ్యులుగా చేర్చుకున్నారు. రేపటి సమావేశంలో ప్రిన్సిపాల్‌ను నియమిస్తారు.

వ్యవసాయ కళాశాల

బాపట్ల, జూన్ 2: వ్యవసాయ కళాశాల ఏర్పాట్లు చేయబూని మద్రాస్ వ్యవసాయ శాఖాపతి డా॥ బి. వి. నాగారావుగారు వచ్చి ఈ చుట్టుపట్ల కొన్ని పొలాలు పరీక్షిస్తున్నారు.

సివిల్ పయనీర్ల అరెస్టు

బళ్లారి, జూన్ 3: జిల్లా పోలీస్ సూపరింటెండెంటు, ఇన్‌స్పెక్టరు, రిజర్వు దళము, సివిల్ పయనీరు ఆఫీసర్లు ఇద్దరును నిన్నరాత్రి బెంగుళూరు రోడ్డులో సివిల్ పయనీర్ ఫోర్స్‌వారిని కొందరిని అరెస్టు చేసి వారి కేంద్రానికి పట్టుకుపోయారు. వారిపై పోలీసువారు కేసు రిజిస్టరుచేసి దర్యాప్తుచేస్తున్నారు. బజారులోపడి వీరు అల్లరిచేస్తున్నందున ఎరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

అగ్నిప్రమాదం

జగన్నాథపురంలో యీ ఉదయం నిప్పంటుకొని ఒక పూరెయిల్లు తగలబడింది. గాలి వీచనందున అంతతో తేలిపోయినది.

జాతీయ యుద్ధరంగం రద్దు

గ్రామ ప్రచారసంస్థ స్థాపన

చెన్నపురి, జూన్ 4: జూలై 1 వ తేదీనుంచి జాతీయ యుద్ధరంగాన్ని అంతంచేస్తూ మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు.

దానిస్థానే గ్రామ ప్రచారసంస్థ నొకదాన్ని స్థాపిస్తున్నారు. ఇది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల చేష్టచేతల్లో ఉంటుంది.

ప్రతి జిల్లాకీ దీని శాఖ ఒకటి ఉంటుంది. పెద్ద జిల్లా అయితే రెండేసి యూనిట్లు ఉంటాయి. ఒక్కొక్క యూనిట్టుకు ఒక మోటారు, సినిమా ప్రొజక్టరూ, ఫిల్ములూ, ఇతర సరంజామా ఇస్తారు. వాస్తవ విషయాలను ప్రచారం చెయ్యటం వారి పని.

ప్రతి జిల్లాకు ఒక ఆర్గనైజరు ఉంటాడు. ఈ సంస్థ అధిక నిల్వలు; లాభాలూ లేకుండా చూడటం, చిన్న సేవింగ్ సర్టిఫికెట్లు కొనిపించటం మున్నగు కార్యాలు చేస్తుందిట. మిగతా వివరాలు క్రమేణా తెలుపుతారు.

ఇది ఇల్లా ఉండగా యుద్ధానంతర కార్యక్రమం క్రింద గ్రామ సంఘాల నిర్మాణం నిమిత్తం రూ 1800 ల జీతం మీద ఒక ఐ. సి. ఎస్. ఉద్యోగిని పెద్ద సిబ్బందినీ నియమించారు. బహుశః ఈ రెండు సంస్థలు సమన్వయంగా పని చేస్తాయనుకుంటున్నారు.

గాంధిజీ సమాధానాలు

(1-వ పేజీ తరువాయి)

సువారికి మీరు సలహాయిస్తారా? కాంగ్రెసువారు తమ పార్టీబలమును పెంపొందించుకొనుటకు యీ నిర్మాణ కార్యక్రమమును ఉపయోగించుకోకుండా ఆపడం ఎలా సాధ్యం?

బ: పార్టీ ఉద్దేశ్యములతోగాని మరియేయితర ఉద్దేశ్యముతోకాని నిర్మాణ కార్యక్రమం చేబట్టడం తప్పనీ యిమనకు పూర్వంగా నిర్మాణోద్దేశ్యంతో మాత్రమే ఆ కార్యక్రమాన్ని కాంగ్రెసువారు సాగించాలనియనేను అనేకసార్లు తెలిపియేయున్నాను. మన విధానాన్ని అనుసరించి ప్రభుత్వ సంస్థలుగాని యితర పార్టీలుగాని నిష్కపటముగా సహాయ్యమొసగే యడల అట్టి సహకారమును పొందవచ్చును. ఎన్నికల నిమిత్తమై యీ విధానమును ఉపయోగించుకోడం ఏమాత్రం భావ్యంకాదు.

ప్ర: భావికాలంలో బహుశా కాంగ్రెసుకు వ్యతిరేకంగా నుండగల సంస్థలు ప్రస్తుతం పునాదులు వేస్తున్నవారి యడల కాంగ్రెసువారులు యెట్టివైఖరి వహించవలెను?

బ: అట్టివారియడల కాంగ్రెసువారు దౌర్జన్యరహితమైన సహాయ్య నిరాకరణ విధానమును సంపూర్ణంగా అవలంబించడమే మంచిది. (అ. ప్రె.)

బల్గేరియా కర్షకనాయకుడు డిమిట్రోవ్

ప్రాణోపద్రవం: అమెరికా శరణు

లండన్, జూన్ 3: బల్గేరియా దేశపు రాజకీయ నాయకుడు డాక్టర్ జార్జి డిమిట్రావ్ బల్గేరియా రాజధాని సోఫియాలోని అమెరికా ప్రతినిధి బార్నెస్ ఎదుట మే 24 న హాజరై తన ప్రాణానికి ముప్పు కలగబోతున్నదని తెలుపుకున్నాడు. ఈవార్త అమెరికా రాజ్యాంగ కార్యదర్శిగా పని చేస్తున్న జోసెఫ్ గ్రూ తెలిపాడని న్యూయార్క్ రేడియో ఇవాళ చెప్పింది.

గ్రూ ఇలా తెలిపాడట: ఈ విషయం అమెరికా ప్రతినిధి బల్గేరియా దొరతనపు ప్రధానికిన్నీ, వైదేశిక మంత్రికిన్నీ ఎరుక పరచి అన్యాయమైన రాజకీయ వేధ ఏమీ లేకుండా డిమిట్రావ్ ప్రాణాన్ని భద్రంగా కాపాడతామని నమ్మబలకవలసిందిగా కోరాడు.

మే 24 న యీ మాటలు మొదలైనవి. నేటివరకూ తృప్తిగా ఏమీ తేలలేదు. అమెరికా ప్రభుత్వం బ్రిటిష్, రష్యా ప్రభుత్వాలవారికి ఈ వృత్తాంతం తెలుపడమైనది.

డిమిట్రావ్ భార్యా పిల్లలు అరెస్టు అయినారు. డిమిట్రావ్ కార్యదర్శి అరెస్టయిన కొన్నాళ్లకే చనిపోయాడు.

జర్మన్ రీఖ్‌స్టాగ్ దహన విచారణకు సంబంధించిన జార్జి డిమిట్రావ్ వేరు. ఈ డాక్టరు జార్జి డిమిట్రావ్ సోఫియా కుట్ర విచారణ ప్రారంభం కాకముందే 1944 లో బల్గేరియా నుంచి తప్పించుకొని పోయాడు. ఇతడూ మరికొందరూ కలిసి రాజ్యద్రోహంగా కుట్రజేశారని ఆ విచారణలో పరోక్షాన ఇతనికి మృత్యుశిక్ష విధించారు.

ఆ తర్వాత మూడేళ్ళు మధ్యప్రాచ్యంలో గడిపాడు. జర్మన్లను బల్గేరియానుంచి తరిమినతర్వాత స్వదేశం పోయి కర్షకపక్షాన్ని సంఘటించాడు. కాని కార్మిక (కమ్యూనిస్టు) పక్షంతో ఘర్షణకలిగింది ఈ పక్షంవారు డిమిట్రావ్ కార్మికులకు కర్షకులకూ విరసం కలిగిస్తున్నాడని నిందించారు. ఈ సాయి మొదట్లో కర్షక పార్టీలోంచి వెలివేశారు అంతేవరకు ఆ పార్టీ కార్యదర్శిగా ఉన్నాడు

సోఫియానుంచి రష్యా వార్తాసంస్థ పరపిన వృత్తాంతంగా మాస్కో రేడియో ఇలా వినిపించింది:

"డిమిట్రావ్‌కు ఏమీ భయం లేదు అతడు బల్గేరియా పౌరుడు కనుక అతణ్ని తమ వశం చెయ్యవలెనని బల్గేరియా ప్రభుత్వం పట్టుకున్నట్లుగా యీధిగా తెలుస్తున్నది." అని.

పేపరు కంట్రోలు ఉత్తరవు సవరణ

న్యూ ఢిల్లీ, జూన్ 3 1944 సం॥ పేపరు కంట్రోలు ఉత్తరవునకు కొన్ని సవరణలను యిప్పుడు ఇండియా ప్రభుత్వంవారు జూన్ 4-వ తేదీ గెజిటులో ప్రకటించి యున్నారు. వాటిలో ముఖ్య సవరణలివి. (1) సొసైటీలు సంఘాలు యితర సంస్థలు తమ వార్షిక నివేదికలు, లెక్కలపట్టికలు, యితర ప్రచురణలు ముద్రించుటకు సాలుకు 50 పౌనుల వరకు పేపరు వాడేందుకు ప్రభుత్వంవారు అనుమతించి యున్నారు. (2) 4 అంగుళాల పొడవు 3½ అంగుళాల వెడల్పుగల డైరీలను యిప్పటివలె ఒక పేజీకి 8 తేదీలు వంతున కాకుండా పేజీ ఒకటికి ఒకే తేదీ వంతున ప్రచురించటానికి అనుమతి బాహుళ్యంగా వర్తించే విధమున జారీచేయబడెను.

(3) 1944 లో జారీఅయిన పేపరు కంట్రోలు ఉత్తరవునుండి చేకూరితము మినహాయింపబడినది. ఈ మినహాయింపు వార్తా పత్రికలకు యితర పత్రికలకు వర్తించదు. (4) ముద్రణాలయాలకు ఇవ్వబడే మూడుమాసాల కోటాను మించి పేపరు వాడేందుకు కొన్ని సందర్భాలలో పేపరు కంట్రోలరు అధికార మొసగవచ్చును. అయితే మొత్తంమీద ఆసంవత్సరం కోటానుండి అధికముగా వాడుకొన్న మొత్తాన్ని సరిపుచ్చవలసి యుండును. లేబిలు లేనట్టి పేపరును అమ్ముడానికి ఉంచుకో రాదని పేపర్ కంట్రోలు ఉత్తరవు సవరింప బడినది. ఇదివరకు లేబిలులేని పేపరు అమ్ముకూడదని మాత్రమే నిషేధం ఉండెను.

(అ. ప్రె.)

సివిలు సప్లయిల డిప్యూటీ కంట్రోలరు జనరలు ప్రకటన

మదరాసు, జూన్ 4: సివిలు సప్లయిల డిప్యూటీ కంట్రోలరు జనరలు యీ క్రింది ప్రకటన గావిస్తున్నారు.

ప్రజా వినియోగ పాయోజనాలకై పర్మిట్లను బడయకోరువారు మదరాసు సివిలు సప్లయిల డిప్యూటీ కంట్రోలరు జనరలుగా కుండా సివిలుసప

వార్తావళి

భీమవరం కాలేజి

భీమవరం, జూన్ 1: భీమవరం కాలేజి ప్రిన్సిపాల్ మామిడిపూడి వేంకటరంగయ్యగారు నేడు అధికారం చాలించారు.

పెదనడ్లపూడి

పెదనడ్లపూడి కిసాన్ కాంగ్రెస్ శాఖయాజమాన్యాన అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన సభ జరిగింది. మైనేని రామకోటయ్య, బి. ఎస్. మూర్తి, మిక్కిలినేని భగవంతరావు నన్నపనేని వంకట్రావుగార్లు ఉపన్యసించారు.

గ్రామోద్యోగి సభ

రాయలసీమ గ్రామోద్యోగులసంఘం 5 వ మహాసభ జూలై 14 తేదిన జరుగనుందని కరణం శ్రీవంకటశేషగిరిరావుగారు పెనుగొండనుంచి వ్రాస్తున్నారు.

శ్రీరామ మహాయాగం

సప్తగోదావరీ తీరాన ద్రాక్షారామ భీమేశ్వరస్వామివారి ఆలయంలో ఏప్రిలు 20 మొదలుకొని మే 30 వరకు శ్రీరామ మహాయాగం — హరిలక్ష, భజన, ఉపన్యాస, పురాణ, కాలక్షేపాదులతో నిరాటంకంగా జరిగినది.

లేఖాంశము

తమ్మిరెడ్డి కృష్ణమూర్తి, గుడివాడ. గుడివాడ ప్రెస్ కార్మికులు రు 5/- కరువుభత్యమడిగినారు. ఒక్క ప్రెస్ వారు తప్ప అందరూ ఇస్తామన్నారు. ఈఒకరు మాత్రం ఇవ్వకపోగా ఇష్టంలేనివారు పోవచ్చునని వచ్చినపనివారలను తోలివేశారు.

ఏలూరు

ఏలూరులో ప్రజా ఆహారకమిటీ యాజమాన్యాన మే 27 న వల్లూరి బలరామకృష్ణగారి అధ్యక్షతన సభ జరిగింది. ఆకుల సుబ్బారావుగారు కమిటీ రిపోర్టు చదివారు. త. రామారావు, నర్రా ఆంజనేయులు, మడుపల్లి వీరరాఘవులుగార్లు ఉపన్యసించారు. నర్రా ఆంజనేయులుగారిని కన్వీనరుగా ఏర్పరచారు.

దక్షిణభారత ఆర్యమహా సమ్మేళనము

నెల్లూరు సమావేశతీర్మానములు

సింధుప్రభుత్వపు సత్యార్థప్రకాశ నిషేధము తొలగవలెను

చతుర్థదక్షిణభారత ఆర్యమహా సమ్మేళనము మే 28 ఉదయం నెల్లూరు పురసౌధమున సమావేశమైనది. ప్రభుత్వము వారు అనుమతి నివ్వకపోవుటచే అధ్యక్షుని పురాలేగింపు నిలిచిపోయినది. సభాధ్యక్షత వహించవలసిన శ్రీకల్లూరు చంద్రమౌళి రాజాలకపోవుటచే శ్రీ హంసానంద సరస్వతి స్వాముల (బవగానపల్లె)వారు అధ్యక్షతవహించిరి. వైదికప్రార్థన హవనముల తో సభ ప్రారంభమైనది. ఆర్యమత పతాకోత్సవమును శ్రీ గోపదేవ్ (తెనాలి) జరిపిరి. పతాకమున ఓంకారచిహ్నముండుటకు గల కారణములను ఓంకారము యొక్క ప్రభావమును సభ్యులకు యెరుక పరచిరి.

శ్రీ పైడా సుబ్బరామయ్య పైసమ్మేళన ప్రతినిధులకు స్వాగతం చెబుతూ ఆహ్వానసంఘ అధ్యక్షోపన్యాసం చదివిరి.

శ్రీ మదనమోహన విద్యాసాగర్ (తెనాలి) సభను ప్రారంభించుచూ ఆర్యసమాజ ప్రాశస్త్యమును, ఆవశ్యకతను నెల్లడించిరి.

శ్రీ హంసానందసరస్వతీ స్వామివారి అధ్యక్షోపన్యాసమైన తర్వాత శ్రీ రుద్రచేనా (వరంగల్) శ్రీ కేశవార్య (తెనాలి) మొదలగువారు ఉపన్యసించిరి.

మధ్యాహ్నము 3 నుంచి 5 వరకు విషయనిర్ణయసభ జరిగినది.

సాయంత్రం 6 కు శ్రీ సావర్కరు 63 వ జన్మదినోత్సవము శ్రీ పైడా సుబ్బరామయ్య అధ్యక్షతన జరిగినది. సభలో పలువురు ప్రముఖులు ఉపన్యసించిరి.

29 ఉదయం 9 నుండి పురసౌధమున పండిత శ్రీ గోపదేవ్ 15 మందికి యజ్ఞోపవీత సంస్కారమును జరిపిరి. ఈ సంస్కారమును గురించియు శుద్ధి ఉద్యమమును గురించియు పలువురు ప్రముఖులు ఉపన్యసించిరి.

10-30. నంకు జాతిభేద నిర్మూలన సమావేశముజరిగినది. శ్రీ మాగంటి బాపినీడు గారధ్యక్షతన శ్రీ వడ్లమూడి వేంకటరత్నము అధ్యక్షతవహించిరి. జాతీయైక్యత కొరకును, మానవాభ్యుదయముకొరకును వర్ణాదిభేదములను నిర్మూలించవలసినదని పలువురు ఉపన్యసించిరి.

సాయంత్రం 6-30కు సత్యార్థ ప్రకాశ సమ్మేళనము బహిరంగసభ జరిగినది శ్రీ గోపదేవు అధ్యక్షతవహించిరి. సత్యార్థప్రకాశముయొక్క ప్రాశస్త్యమును విపరీతపు మానవులెల్లరు దానిని చదువవలసినదని పలువురు ఉపన్యసించిరి. గ్రంథ విషయమై కొందరికి గల దురభిప్రాయములను తొలగించి ప్రపంచమునందలి ముఖ్యమతముల సన్నిహితిని తెలుసుకొనుటకు ఆ ఒక్క గ్రంథమే దర్పణము వంటిదని పెల్లడిపరచిరి. మానవజాతి గర్భమున ప్రవేశించిరది మొదలు మరల శరీరత్యాగమువరకు చేయవలసిన విధులు నన్నిటిని సమగ్రముగ స్పష్టముగ తెలియజేయు గ్రంథమిది యొక్కటియే యని చాటిరి.

ఫలాపేక్షారహితముగ శ్రమపడి సత్యార్థ ప్రకాశముయొక్క ఆంధ్రానువాదమును చక్కగాచేసి యిచ్చిన శ్రీ వడ్లమూడి వెంకటరత్నముగారికి వైజాంఆర్యప్రతినిధి సభవారు నూట పదహారు రూప్యములు దుశ్శాలువతో సన్మానించిరి.

తదనంతరము బహిరంగసభలో యీ క్రింది తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదింపబడినవి.

ఆర్యసామాజికుల ధార్మిక గ్రంథమగు సత్యార్థ ప్రకాశమందలి 14 వ అధ్యాయమును అచ్చొత్తరాదను సింధుప్రభుత్వపు నిషేధపు టుత్తర్వును ఖండించారు. సింధు ప్రభుత్వమువారి అక్రమచర్య విక్టోరియా రాణి ప్రకటించినమత స్వాతంత్ర్యసూత్రమునకు భిన్నము గనుక సింధుమంత్రివర్గపు నిషేధాజ్ఞను తమ ప్రత్యేకాధికారమును వినియోగించి రద్దుపరచవలసినదిగా సింధు గవర్నరును ప్రార్థించారు.

హైద్రాబాదు స్టేటు గుల్బర్గాలో జరిగిన చతుర్థ ప్రాంతీయ ఆర్యసమ్మేళనమున మానవీయ ఆర్యసేవలపై పోలీసువారు జరిపిన అక్రమచర్యలపట్ల ఆగ్రహమును వెలిబుచ్చినారు. ఈ విషయమును నిష్పక్షపాతదృష్టితో విచారించుటకై అనధికార సభ్యులతో కూడిన ఒక సంఘమును నేర్పరుపవలసినదిగా నిజాంప్రభుత్వమును కోరినారు. హిందూప్రజల ప్రాణమాన విత్తములకు హాని కల్గించుచున్న నిజాం ప్రభుత్వ విధానమునందు జోక్యము కలుగజేసుకొని హిందువుల హక్కులను కాపాడవలసినదిగా వైస్రాయిని ప్రార్థించనైనది.

ప్రభుత్వ విపరణములయందు ఆర్య (హిందువు) ల విషయమున మాత్రము జాతిమతము కులము అను శీర్షికలుంటున్నవి. ఇవి ఇతర మతములవారికి లేవు. ఆర్యుల (హిందువుల) కు మాత్రమే యితరుల కుంచినట్లే ఒక్కజాతి అను పదమును మాత్రముంచవలయునని ప్రభుత్వమువారిని ప్రార్థించారు.

హిందువులందరు ప్రభుత్వమువారి వివరణములయందు ఇతర మతస్థులవలె 'జాతి' అను పదమునకు యెరుగుట ఆర్య (హిందు) శబ్దమును 'మతమునకు వైదికధర్మము అను పదమునే ఉపయోగించుచు తక్కిన వివరములు కులము మొదలైనవి రద్దుచేయించుకొనుటకు తీవ్రముగ కృషిచేయవలయునని హెచ్చరించారు.

ఆర్యజాతి సంఘటనకు శుద్ధిఉద్యమము అత్యంతావశ్యకమైనదని పెల్లడిపరచుచు వైదిక ధర్మమునందు ప్రేమ ఆస్థలను గలిగిన దక్షిణ హిందూవాసు లందరును శుద్ధి సంస్కార పురస్కరణమున స్వయముగా అత్యంతశ్రద్ధను వహించి, కారణాంతరముల అన్యమత స్వీకారమునేసి వుండి మరల హిందూమతమున ప్రవేశింపదలచుచున్నవారి నందరను శుద్ధి సంస్కారము ద్వారా సంఘమున చేర్చుకొనగోరుచున్నారు.

జాతిభేద నిర్మూలనకు అత్యంతావశ్యకమైన యీక్రింది నిబంధనలను హృదయపూర్వకముగా ఆచరింపవలెనని తీర్మానించారు.

1. ప్రతి మానవుడు తనకులమునకు నిమ్నమైన, చౌదరి, నాయుడు, సప్త, శేర్వ, శాస్త్రి వగైరాలను విసర్జించవలెను.

2. ఎవ్వరిని కులమునుగూర్చి ప్రశ్నించరాదు. మీరెవరని యెవరైనా అడిగినచో ఆర్య (హిందు) అని మాత్రమే తెలుపవలెను. అటుపైన ప్రశ్నించినచో కలహదేవుల పాటింపను. మాకు కులము లేదని ప్రత్యుత్తర మొసగవలయును.

అస్పృశ్యతాది సమస్త సాంఘిక దురాచారములకు జాతిభేదము మూలమనియు అట్టిదానిని నిర్మూలించుటకు వర్ణాంతర వివాహ భోజనాదుల కార్యక్రమమును అమలుజరుపవలెనని తీర్మానించినదైనది.

ఆదుర్తి రామారావుగారి స్మృతి

రాజమండ్రిలో సభ

రాజమండ్రి, జూన్ 2: స్వర్గీయ శ్రీ ఆదుర్తి రామారావుసంతులుగారి స్మారకోత్సవము నిన్న కామేశ్వర వారింటిలో దేశభక్త కొండ వంకటప్పయ్య పంతులుగారి అధ్యక్షత జరిగినది.

రామారావుగారి రూపపటాన్ని శ్రీ వి. వి. గిరిగారు పెల్లడించారు.

రామారావు విద్యాసర్థక ధర్మసంస్థ నిర్వాహకధర్మకర్త దాసామెర్ల వేంకట్రావుగారు ధర్మదాత జీవితమును, దాన విశేషములను క్లుప్తంగా తెలిపారు.

వంకటప్పయ్యపంతులుగారు రామారావుగారి జీవితాన్ని స్మరిస్తూ వారి బహుచర్య కీర్తను, దానబుద్ధిని కొనియాడి వారి సేవాతత్పరత ఆదర్శప్రాయమని చెప్పారు.

వందన వాచకముతో సభ ముగిసినది.

విద్యాసర్థక ధర్మసంస్థ ప్రస్తావన శాసనము:

కీ॥ శే॥ రావుసాహేబు ఆదుర్తి రామారావుగారు తమ పేలువామా దాన శాసనమువలన వప్పగించిన మూలధనముతో శాసనములోని నిబంధనల ననుసరించి యీ ధర్మసంస్థ 1943 నంలో యేర్పడినది. శాసనమువలన రామారావుగారు తమ యావస్తు నగదు ఆస్తినిన్ని దత్తయజ్ఞశ్రాద్ధకు చెందిన అర్హులైన పేద ఆంధ్ర బ్రాహ్మణ విద్యార్థుల విద్యాపోషణ కొరకు దానముచేసి యీ శాసనపరిపాలనమును తమ నేర్పరచిన పదుగురు ధర్మకర్తలకు నియోగించియున్నారు. ఈ మూలధనము (ధర్మనిధి) ఒకలక్ష రూప్యములకు మించిన విలువ కలిగియున్నది.

ఉపకార విద్యావేతనములు

మూలధనముపైన ప్రతి సంవత్సరము లభించు ఆదాయముతో అనుకూలమైనంత మంది విద్యార్థులు (యువకులు, యువతులు) పాఠశాలలలోను కళాశాలలలోను సామాన్యపు విద్యకాని, సాంకేతిక విద్యకాని, వృత్తివిద్యకాని అభ్యసించు సాయపడు నిమిత్తము ఉపకార విద్యావేతనము (స్కాలరుషిప్పు) లొసగబడుచున్నవి. సంస్కృత వైదిక విద్యలను, కళలు మొదలైన విద్యల నభ్యసించువారును వేతనములు కర్హులు కావచ్చును.

ఉపకారవేతన మొసగబడిన విద్యార్థులు అర్హులైనచో తమవిద్యను పూర్తి చేసుకొను పర్యంతము తమ వృద్ధిక్రమానుసారము తగిన సహాయమును పొందగలరు. కాని వేతనము ననుభవించు విద్యార్థులు, విద్యాభ్యాసము చేయునంతకాలము అని సూచితులుగా నుండవలయును అను శాసన నిబంధన మూలమున వీరి విద్యాభ్యాసము నకు బ్రహ్మచర్యము నిర్దేశింపబడినది.

ఉపకారవేతనములు ప్రతిసంవత్సరము సామాన్యముగా నాయాతరగతుల విద్యాబోధనమునకు నియమింపబడిన రుసుములను పూర్తిగా చెల్లించుట కనువగునట్లు అయా తరగతుల ననుసరించిన వేర్వేరు విలువలు కలిగియున్నవి.

ఈ ధర్మనిధిని ముఖ్యముగా ఉన్నత విద్యాభివృద్ధికై వినియోగింపవలయునని ధర్మకర్తల యభీష్టము. ఈ యుపకారమును శాఖీయులు ఉచితరీతిని ఉపయోగించుకొని ధర్మము శాశ్వతోపకారి యగునట్లు సహకార మొసంగుదురని ధర్మకర్తల యాశయము.

ధర్మకర్తలు

శ్రీ దాసామెర్ల వంకట్రావుగారు, (నిర్వాహక ధర్మకర్త). శ్రీ గాడిచర్ల నరసింహారావుగారు, శ్రీ దునుర్తి వెంకటరామస్వామిగారు, శ్రీ దేశభక్త కొండ వంకటప్పయ్య పంతులుగారు, శ్రీ దునుర్తి కోవెంకటరామస్వామిగారు.

(శ్రీ రామారావుగారి స్మృత్యుత్సవ సభా వృత్తాంతం వేరే ప్రచురించబడినది.)

వీరేశలింగపర్వంతి

ఏలూరులో యువజన సంఘం తరఫున మడుపల్లి వీరరాఘవులుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీరం నాగభూషణం, అప్పల స్వామిగార్లు ఉపన్యసించారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 4:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెసినవప్పు డిటో ఆఫీసు వెల 54-4-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం 135-0-0 ఎప్పుచెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. స్థానులేదు. కొబ్బరినూనె 38 పౌనుగల డబ్బా 1-కి 18 4-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: కెండోరకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు చెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0. చక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు: వెండి: నేటి సుద్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (చిల్లరదర) 51-6-0 పెల్లా బంగారు తులం 74-13-0. వీసువెండి తులము 100-కి (రెడి) 133-12-0 తులం వెండి 1-కి 1-5-6.

నూలుదరలు

వదురుమిల్సు:— 29 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5 పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు: నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-14-0. 60 నెం. కొరారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొర్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 38-8-0.

EDUCATIONAL

S. B. V. D. ABHA HIGH SCHOOL, PULLAMPET.

నాలుగవ ఫారం ప్రారంభించుటకు డిపార్టుమెంటువారు అంగీకరించినారు. ఈనెల 15-వ తేదినుండి నాలుగవ ఫారం ప్రారంభింపబడును. దరఖాస్తులు 11-వ తేదినుండి ఇవ్వబడును.

టెండరు నోటీసు

యేలూరు మునిసిపాలిటి

దిగువ తెలిపిన రోడ్లకు బిటుమెన్ సెమిగ్రౌట్ సర్‌ఫేసు వేయుటకు 1945 జూన్ 25-వ తేదీ సా॥ 4 గంటల లోపుగా దిగువ సంతకం చేసినవారికి చేరులాగున సీలు టెండర్లు కోరబడుచున్నవి. టెండరుపత్రములు ప్రార్థి చిరునామా, పేరు, ప్రతిష్ఠలు చేకూర్చును. దరిద్రుణ్ణికాదు (తంత్రములో వ్రాసియున్న ప్రకారము) రాజువలె ధనవంతుని జేయును. వెల రు 7-10. ప్రత్యేకపుది. శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది రు 29-11-0. అన్నివిధములైన అదృష్టమునకు. సంపదకు ప్రతికుటుంబీకుడును, లేదా వ్యాపారస్తుడును ఒక తాయత్తును ఉంచుకొనవలెను.

బగలముఖి కవచం

ఇది మీశత్రువులను జయించుటకు తోడ్పడును. ఈ కవచప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో, అభివృద్ధి, అధికారుల ప్రాపకము పొందగలరు. అంతేగాక దీనిని ధరించినవారు ఎట్టి వ్యాజ్యములలో నైనను గెల్వగలుదురు. ఇది అన్నిప్రమాదములకు, అపాయములకు రక్షణ. వెల రు 9-2-0. ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కలిగించేది రు 34-2-0 (బావాల్‌తేనును గెలిచిన బావాల్‌కుమార్ యీకవచాన్ని ధరించిరి.)

వశీకరణ (మోహినీ) కవచం

దీనిని ధరించిన పురుషునికిగాని, స్త్రీకిగాని అందరు చెప్పుచేతులలో నుందురు. వెల రు 11-8-0. ప్రత్యేకపుది. సత్వర ప్రయోజనకారి రు 34-2-0.

ALL INDIA ASTROLOGICAL & ASTRONOMICAL SOCIETY (Regd.)
(Estd. 1907 A. D.)

HEAD OFFICE:—105, (A.P.) Grey Street, "Basahta Nivas" (Sri Sri Nabagraha and Kali Temple) Calcutta. Phone B. B. 3685. BRANCH OFFICE:—17, Dharamtola Street, (Wellingiton Sq. Junction) Calcutta, Phon Cal. 5712. LONDON OFFICE:—Mr. M. A. Curtis, 7-A, Westway, Raynes Park,

సంప్రదించుకాలము: హెడ్డాఫీసు: ప. 8-30 నుంచి 11-30 గంటల వరకు. బ్రాంచి: సా. 5-30 నుంచి 7-30 గంటల వరకు.

మీరు జాబులు ఇంగ్లీషులో సరిగా హెడ్డాఫీసుకే వ్రాయవలెను.

మరా:—మా పైటి, ఫండిత్‌జీగారల పేర్లు, అడ్రెసు బాగా రాయండి. లేకపోతే మీకు మోసపోవచ్చు. మా తొమ్మిదులపేర్లు, మూడులపట్ల రామ అనుకరింపబడుచున్నవి. ఈ బనములైన పేర్లవలు పరిశీలనముగా మాకు వస్తున్నవి. జాబులు, డబ్బు వగైరాలన్నియు సరాసరి హెడ్డాఫీసుకే పంపవలెను.

యుద్ధమునుగురించి అద్భుత జ్యోతిష ఫలితము

1939 సెప్టెంబరు 3-వ తేదీన చెప్పినజ్యోస్యం ఇప్పుడు నిజమైనది.

"కలకత్తాలోని అఖిలభారత జ్యోతిష ఖగోళశాస్త్రసంఘముయొక్క జ్యోతిష్కులును, ఖగోళశాస్త్రజ్ఞులు ప్రస్తుత గ్రహస్థితిలో బ్రిటనుయొక్కయు, చక్రవర్తిగారియొక్కయు, స్థితియు విచారించి నేటి యుద్ధమున బ్రిటిషువారి ప్రతిష్ఠ హెచ్చుననియు, బ్రిటను విజయము పొందుననియు జ్యోతిషము చెప్పుచున్నారు."

పైన తెల్పిన జ్యోతిషము ఇండియామంత్రికిని, వైస్రాయికిని, బెంగాలు గవర్నరుకును పంపబడగా అందినట్లు వారివద్దనుంచి ఉత్తరములు వచ్చియున్నవి. వారి ఉత్తరములు, వరుసగా ది 12-12-'39 మెహెం నెం. 301/A XX-A-24. బెంగాలు గవర్నమెంటు ద్వారా, ది 7-10-39 నెం. 3/M. P. బెంగాలు గవర్నమెంటు క్యాంపు, ది 6-9-39 నెం. D. O. 39-T. ఈ జ్యోతిషఫలితం చెప్పినది

హిందూదేశపు ఉత్తమజ్యోతిష్కుడు, తాంత్రికయోగి అయిన

రాజజ్యోతిష, జ్యోతిషశిరోమణి పండిత రమేశ చంద్రభట్టాచార్య, జ్యోతిషార్ణవ, యం. ఆర్. ఎ. యస్. (లండను)

వీరు అంతర్జాతీయ విఖ్యాతులు, ప్రపంచ ప్రసిద్ధమయిన అఖిలభారత జ్యోతిష, ఖగోళశాస్త్ర సంఘముయొక్క అధ్యక్షులు, తాంత్రిక, వైదికకర్మలలో అశేషప్రవేశము కలవారు. నమ్మదగినవి లేనివారియొక్కయు, ఆధునికశాస్త్రజ్ఞు లనబడెడివారి యొక్కయు పలుకుబడిలోనున్న ఆధునిక ప్రపంచము వీరిప్రజ్ఞపు దిగ్భ్రమచెందినది.

కొద్ది సంవత్సరముల పూర్వ మీ పండితునకు 'జ్యోతిష శిరోమణి' యను బిరుదు బహూకరింపబడినది. ఈ అపూర్వ గౌరవము, జ్యోతిష, ఖగోళశాస్త్రములందు వీరొనర్చిన ప్రత్యేక కృషికిని, స్వతంత్ర పరిశోధనకును ఒక బహిరంగసభలో "అఖిలభారత పండిత మహామండలి" చే ఇవ్వబడినది. సాముద్రిక శాస్త్రమునను, తాంత్రిక కర్మలలోను వీరిశక్తి అపూర్వమైనది, భారతదేశమున అనన్యసాధ్యమయినది.

తన అద్భుత ఫలితములకు ఆరవ జార్జి సార్వభౌమునిచే ఎక్కువగా ప్రశంసింపబడిన జ్యోతిష్కులు ఇండియాలో వీరొక్కరే. హిందూదేశపు అష్టాదశ ప్రముఖ మహారాజులును జ్యోతిషమునను, మంత్రవిధులలోను వీరి అద్భుత విజయములకై వీరిని గౌరవించియున్నారు.

ఈ పండితోద్దండుడిచ్చు జ్యోతిషఫలితములు, దుష్టగ్రహబలమును రూపుమాపు వీరి అద్భుత మంత్రవిధానము, కోర్టువ్యవహారపు చిక్కులలో జయము కలుగజేయు వీరి శక్తి, యోగతాంత్రికశక్తులచే అసాధ్యమగు వ్యాధులను (ఉబ్బసము, మూలశంక, అరిమూత్రము, ఇంద్రియనష్టము, కష్టతరమైన పిచ్చ, మూర్ఛ, అపస్మారము, ఇంకను వంధ్యత్వము, బహిష్టునయమయిన బాధ, రక్తప్రదరము మొదలగు పలువిధములగు స్త్రీవ్యాధులు) నయముచేయుటలో వీరిప్రభావము నిజముగా అసాధారణమని సుప్రసిద్ధము. భారతసంస్థానాధీశులు, హైకోర్టుజడ్జీలు, దివిజన్లరమిషనర్లు, అడ్వకేటులజనరలులు, నవాబులు, రాజాలు, మహారాజాలు మొదలగువారును గాక ఇంగ్లాండు, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, జపాను, మలయా, సింగపూరు మొదలగు దేశములందు సుప్రసిద్ధులనేకులు వీరి అద్భుత శక్తులను గురించి ప్రశంసాపత్రముల నిచ్చియున్నారు.

వేలకొలదిగా వచ్చియున్న అభిప్రాయములు కొన్ని:

అల్‌వర్ మహారాజాగారు:—"పండిత్‌జీయొక్క అతి మానుషశక్తికి నే నచ్చెరువందుచున్నాను. ఆయన గొప్ప తాంత్రికుడు."

త్రిపురసంస్థానపు 6-వ దేవగర్ మహారాణిగారు:—"ఆయన కవచములశక్తి, మంత్రశక్తి నన్ను ఆశ్చర్యపరచుచున్నవి. ఆయన నిశ్చయముగా మహత్తర శక్తి సంపన్నుడు."

గౌ॥ సర్ మన్మథనాథముఖర్జీగారు, కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి:—"శ్రీ రమేశ చంద్రగారి అద్భుతశక్తి, తెలివితేటలు, ఒక గొప్ప తండ్రినుంచి ఒక గొప్ప పుత్రునకు సంక్రమించి మాత్రమే కావలెను."

సర్ మన్మథనాథ్‌రాయ్ చౌదరిగారు, శాంటోష్ మహారాజా, బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిలు మాజీ అధ్యక్షులు:—"నా పుత్రుని చూచి నా భవిష్యత్తును గురించి వీరు చెప్పినది అక్షరాల జరిగినది. వీరు నిజముగా అసాధారణ శక్తిగల జ్యోతిషులు."

గౌ॥ బి. కె. రాయిగారు, ఒరిస్సా అడ్వకేటు జనరలు:—"ఒకమారు నాదంక చూచినమాత్రమున నా మనోభావములను వెలిబుచ్చు మొదలుపెట్టిరి. ఇంకను అనేక విషయములు అద్భుతముగా తెల్పిరి. వీరు నిజముగా మానవాతీతమగు శక్తి కలవారు."

గౌ॥ రాజప్రసన్నదేవ్‌రాయ్‌కోట్, బెంగాలుప్రభుత్వపు మంత్రి:—"పండిత్‌జీ గణిత శక్తి, మంత్రశక్తి నన్నేకమార్లు అద్భుతపరచినవి. ఆయన శాస్త్రములో నిజముగా అద్వితీయుడు."

గౌ॥ సరళాదేవి, కాంగ్రెసు నాయకురాలు, ఒరిస్సా అసెంబ్లీ, సభ్యురాలు:—"నా జీవితమున జరిగిపోయిన కొన్ని విశేషములను సరిగా చెప్పినారు. నా జీవితములో ఇట్టి అద్భుత జ్యోతిషుని నేను చూచియుండలేదు."

జె. ఎ. లారెన్సుగారు, ఒసాకా, జపాను:—"మీ కవచమువలన నేను మంచి ఫలితములు పొందుచుంటిని. అది నేను ధరింప మొదలుపెట్టినప్పటినుంచి నా కుటుంబమున అందరును నూతనజీవితమును పొందదొడగిరి."

ఆండ్రెబెంప్‌గారు, 2723, పావ్యులర్ అవెన్యూ, చికాగో ఇలినాయిస్, సం॥ రా. అమెరికా:—"నేను రెండు మూడు సందర్భములలో మీ కవచము అనేకము కొనియున్నాను. అవియన్నియు బాగుగా పనిచేసినవి."

శ్రీమతి యస్. డబ్ల్యు. గిల్లెస్‌పీ, డెట్రాయిట్ మిచ్. సంయుక్తరాష్ట్రాలు అమెరికా:—"నేను మీ ప్రత్యేక ధనద తాయెత్తును ధరించుచున్నాను. ఇంతవరకు నా అదృష్టము పూర్వముకన్న చాలా మెరుగుగా నున్నది."

కె. రుచిపాలుగారు, షన్‌హై, చైనా:—"మీరు నా భవిష్యత్తును గురించి వ్రాసి యిచ్చిన దంతయు అద్భుతముగ రు. చ. తప్పక జరుగుచున్నది."

ఇజాక్ సుమి ఇహాగారు, గవర్నమెంటు గుమాస్తా, కర్టుమావాసు, టేక్‌చాంగ్, పశ్చిమ ఆఫ్రికా:—"నేను మీ వద్దనుంచి తెప్పించుకొనిన తాయెత్తులు నాకు అద్భుతముగ తోడ్పడుచున్నవి."

బి. జె. ఫెర్నాండోగారు, ప్రొప్రైటర్ యస్. సి. నోబరీ పబ్లిక్, కొలంబో, సిలోను:—"మీ కవచములవలన నాకు అద్భుతఫలితములు కలిగినది. గత 29 సంవత్సరములనుంచి దాదాపు ప్రతిసంవత్సరమును నేను మీతో సంబంధము కలిగి ఇంచుమించు రు 3000 లు వెచ్చించియున్నాను."

కాప్టెన్ ఆర్. సి. భసోట్‌గారు c/o ADMIN COMDT మైమినోనింగ్ "25-3-1944 తేదిన నేను మీ రెండుతాయెత్తులను ధరింప మొదలుపెట్టితిని అది మొదటు రెండునెలలలో నా చెడ్డరోజులు మంచిరోజులుగా మారినది. జ్యోతిషములో మీరు నిజముగా అద్భుతమాంత్రికులు. నేను మీ సంఘములో సభ్యుడ నైనందుకు గర్వించుచున్నాను."

పైవారుగాక వారి అద్భుతముల గురించియు, మంత్రశక్తులగురించియుస్వయముగ అనుభవమున్నవారు ఇంకను అనేకు లున్నారు.

ఆశలన్నియు వదులుకున్నవారందరు ఈ పండితుని అద్భుత శక్తులను పరీక్ష చేయవలసినదిగా కోరబడుచున్నారు.

3 అద్భుతమైన తాయిత్తులు (గ్యారంటీ.) గుణంలేనిచో—డబ్బు వాపసు.

ధనద కవచం

లేక రోర్పు చైల్డు తాయెత్తు

దీనిని ధరించినవారు కొద్దిశ్రమతో అధికధనాన్ని ఆర్జించగలరు. ఎప్పుడైనా, దేన్ని గురించైనా తలచుకున్నంతమాత్రాన, అది నిరాలస్యంగా చేకూరుతుంది. లక్ష్మీదేవి వారి యిండ్లలోనే చిరస్థాయిగావుండి, పుత్రసంతానం, అపారసంపద, దీర్ఘాయువు, పేరుప్రతిష్ఠలు చేకూర్చును. దరిద్రుణ్ణికాదు (తంత్రములో వ్రాసియున్న ప్రకారము) రాజువలె ధనవంతుని జేయును. వెల రు 7-10. ప్రత్యేకపుది. శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది రు 29-11-0. అన్నివిధములైన అదృష్టమునకు. సంపదకు ప్రతికుటుంబీకుడును, లేదా వ్యాపారస్తుడును ఒక తాయత్తును ఉంచుకొనవలెను.

విధి నెరవేర్చుచున్న ఏ. ఎన్. ఎస్. నర్సులు

తాను ఉపయుక్తంగా వున్నాను అనుకొనే స్త్రీ ఆనందపడుతుందని

మీకు తెలుసునా?

ప్రస్తుతం ఇండియాలోని మిలిటరీ వైద్యాలయములలో రోగులకేమి, గాయపడిన వారికేమి సేవచేస్తున్న నర్సులు "కారుణ్యదేవతలు" అని పిలువబడడం వారికి న్యాయంగా తగినపేరు. (ఏ. ఎన్. ఎస్) సహాయక నర్సింగుదళములో చేరిన స్త్రీల గౌరవ, హోదాలు అనుభవము హెచ్చుచున్నవి. ఇది మీరు చెయ్యగల యుద్ధకాలపు పని!

యుద్ధానంతరము పౌరజీవితములో స్వతంత్రముగా, అత్యంత ఉపయుక్తముగానుండు పనిని చేసుకొనుటకు ఏ. ఎన్. ఎస్. లో ఉద్యోగము లాభించగలదు. ఎందుకంటే, అందులో శిక్షణ, అనుభవము అంతగా ఉత్తమమైనవి. ఏమయినా, వైద్యవృత్తిలో అనుభవము గృహిణిగాను, మాతగాను, లేదా దేశంలో సంఘసేవికగాను అమూల్యముగా నుండగలదు.

ఏ. ఎన్ ఎస్ జీతము తగినంతగా హెచ్చించబడినది. ఉదాహరణముగా కొత్తగా జనరల్ సర్వీసు జీతము నెలకు రూ 135-175. బస, భోజనము, సేవకులతోసహా ఉచితము. లేదా, అవి లేకుండా జీతము నెలకు రూ 203-213 17 నుండి 45 సంవత్సరముల వరకు వయస్సుగల యే స్త్రీయైనను ఇందులో చేరవచ్చును వీరు బ్రిటిష్ ఇండియాలోని వారుగాని, స్థానిక సంస్థానములలోని లోనివారుగాని అయియుండవలెను

పూర్తి వివరములకు లేడీ సూపరింటెండెంటు సెంట్ జాన్ అంబులెన్సు బ్రిగేడ్ ఓవరుసీస్, మద్రాసుకు వెంటనే వ్రాయండి. అభ్యర్థు లందరునూ ఆంగ్లమున స్పష్టముగ సంభాషించుట, రాసి చేయుట తెలిసియుండి, అప్లికేషన్ ఫారమ్‌లలోరకు పెట్టుకొను దరఖాస్తులను ఆంగ్లములో వ్రాయవలెను.

AAA. 1200 IG

ఇంతకుముందు అనుభవమేమియు అవసరములేదు. కాని, నర్సింగులో అనుభవము వున్నట్లయితే పెద్ద జీతములో చేరవచ్చును.

నర్సులను జాగ్రత్తగా చూస్తారు. తమంతటతామే విదేశాలకు వెళ్లదలచినవారు తప్ప, మిగతావారందరు ఇండియాలోని ఉద్యోగములలోనేనియమించబడుదురు

స్త్రీలకు

ఏ.ఎన్.ఎస్

సర్వోత్తమమైనది

మదరాసు రేడియో

జూన్ 6 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 6.30. సా॥ 6.50 కే. రామయ్య (నాగస్వరం) మ॥ 1.0; సా॥ 5.30 టి పద్మనాభరావు. మ॥ 2.10 టి. యస్. రామచంద్రన్ మ॥2.30 టి. యస్. కోమలవల్లి. మ॥ 3.0 సి. నరసరాజు. సా॥ 7.15; రా॥ 8.15 మైథిలి నాగేశ్వరన్. రా॥ 10.0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7.0 యుద్ధగతి (తెలుగు) 7.15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0; రా॥ 8.45 కుంభకోణం శివపతి వేణువిల్లె (పిడేలు) సా॥ 6.0, రా॥ 8.10 కే. ఏ. బాలసుబ్రహ్మణ్య భాగవతర్, రా॥10.5 రికార్డులు.

ధీరు స్వయముగా వచ్చి

పరీక్షించి తేడా చూచుకొనగోరుచున్నాము

నాణ్యానికి సాటిలయినది లేదు. దానికి తగిన ఖరీదు యిస్తే గాని మనకు నాణ్యమైన వస్తువు దొరకదు. వజ్రముల నాణ్యతలో ఢోకరికి యేవిధమైన సందేహము వుండదు. భాషాలాల్ వారి నిపుణులచే సెలెక్టుచేయబడిన స్టాకులో నుండి మీరు వజ్రములను యెన్నుకొన్నట్లయితే, వాటిని యితర వజ్రాలతో పోల్చిచూచినా యేమీ భయముండదు.

బా పా లా ల్సు

పేరొందిన నగల వర్తకులు,

మదరాసు.

ప్రకటన

కృష్ణా జిల్లాబోర్డు సెకండరీ పాఠశాలలలో ప్రయివేటు విద్యార్థుల ప్రవేశ పరీక్ష 1945 జూన్ నెల 27,28,29 వ తేదీల జరుపబడును. ప్రవేశరుసుము, టైంటేబుల్ తదితర విషయములన్నియు ఆయా ప్రదేశముల సెకండరీ పాఠశాలల యందు జూన్ 19 వ తారీఖులోపల తెలిసికొనవచ్చును.

కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు, చిలకలపూడి. 29-5-45 | ఎం. హుమాయూన్, ప్రెసిడెంటు.

కావలెను

తే 30-6-1945 దీ లోపుగా చేరునట్లు ఈ హాస్టలులలో 'స్లంబరు' ఉద్యోగమునకు దరఖాస్తులు పంపించవచ్చును. నెల ఒకి జీతము రూ 60-0-0. ఇతర వివరములకు, Fort st. GEORGE GAZETTE (PART II) d. 22-5-'45 పేజీ 357 చూడగలరు.

కింగు జార్జి హాస్టలు, విశాఖపట్టణము. 28-5-1945. | ఆర్. మహాదేవన్, సూపరింటెండెంటు.

ప్రకటన

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తిప్పనగుంటగ్రామములో మా తాలూకా ఆయకట్టు సల్లం జిరాయితి భూములు విక్రయించబడును. గారా కొనదలచినవారు మమ్ములనుగాని మా మేనేజరు గారిని గాని కలుసుకొనవచ్చును. ఈ భూములు పీరవల్లి గ్రామ పొలిమేరను యేలూరు కాలవను ఆనుకొనియున్నవి.

శ్రీరాజా వెంకటమురళీగోపాలఅప్పారావు బహద్దరు జమీందారు ఆఫ్ నిడమర్రువారి రాయెస్టేట్లు

నూజివీడు, 17-5-1945.

నవభారతి గురుకుల విద్యాలయము, రాజమండ్రి.

బాలబాలికలకు చక్కని వసతి సౌకర్యాల, ఆంధ్ర మెట్రిక్యులేషన్‌కు శిక్షణ చేయబడుగురు. ప్రాస్పెక్టస్‌కు 4 అణాబిళ్లలు పంపుడు. కరస్పాండెంటు.



సిబాకో

సైజు హాల్లర్ స్కిన్స్ నంబర్లు 1, 7

మంచి టెంపరుతో తయారైనవి. మన్నికగలవి. మీ వర్తకులవద్ద కొనండి. లేక, ఇండస్ట్రీస్ అండ్ ట్రేడ్స్ కార్పొరేషన్ 109, మింట్ స్ట్రీట్. మద్రాసు వద్ద కొనండి.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, G T, Madras

ఒరిస్సా ఆంధ్రులు ఒరిస్సావారే

ఎంతఅధికారము లభిస్తుంది? అన్నదేప్రశ్న

హరికృష్ణమెహతాబ్ వివరణ

(స్వకీయ విలేఖరి)

బరంపురం, మే 31. కాంగ్రెసు వర్కింగు కమిటీసభ్యుడు శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారు మే 23 న ఇక్కడికి వచ్చేశారు.

సాయంకాలము విశ్వనాథ దాసు గారింటి వద్ద మెహతాబ్ గారు జిల్లా కాంగ్రెసు సభ్యులను కలుసుకొని జిల్లాలో కాంగ్రెసు కార్యక్రమము సాగించే విషయం చర్చించారు.

ఈరోజుకూడా ఆ చర్చలే జరుగుచున్నవి. ఈ ఉదయం జిల్లాబోర్డు అధ్యక్షుల శాసన సభాసభ్యులు, పూర్వం కాంగ్రెసులో ఉండి, చీలిపోయి మాజీమంత్రి గోదావరి మిశ్రాగారితో మంత్రివర్గ నిర్మాణానికి తోడ్పడిన శ్రీ దేవాకర పట్నాయక్ గారు, శ్రీ మెహతాబ్ గారితో సంభాషించారు.

ఒరిస్సాలోని అన్యరాష్ట్రీయులు

తరువాత పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు వారిలా జవాబులు చెప్పారు.

1. రాష్ట్రాలలో ఉండే మైనారిటీల యెడల రాష్ట్రీయ ప్రభుత్వాలవైఖరి ఎలా గుండాలి. ఉదాహరణకు, ఒరిస్సాలోని ఆంధ్ర మైనారిటీని ఓడ్రులతో సమానంగా చూడాలా, అక్కర్లేదా; ఉద్యోగాల విషయంలోను, విద్యాలయ ప్రవేశానికి, వీరివద్దనుండి డామిసైల్ సర్టిఫికేట్లు పుచ్చుకోవలసిందేనా? అన్న ప్రశ్నకు వారిలా జవాబు చెప్పారు:

రాష్ట్రీయ ప్రభుత్వాలు అందరిని ఒకే మోస్తరుగా చూడాలి. ఏభేదం చూపించరాదు. ఒరిస్సాలో, ఆంధ్రులు, బెంగాలీలు, ఓడ్రులవంటివారే. వారికి సమాన హక్కులు అన్ని విషయాలలోను ఉండాలి. ఓడ్రులు, తెలుగు ప్రత్యేకజాతిఅని, ఆంధ్రులు, బెంగాలీలు, వేరొక జాతివారనియు తలచి, వారికి సమాన హక్కుల యివ్వడానికి వెనుకతీసినప్పుడు; ఆంధ్రులు బెంగాలీలు అసలు ఓడ్రులతో కలసిమెలసి ఉండక, రాష్ట్రీయ సౌభాగ్యం కొరకు పాటుపడక పోయినప్పుడే, యిబ్బంది వస్తుంది. ఒక రాష్ట్రంలో నివసించే ప్రజలు అందరు ఆ రాష్ట్రపౌరులనే వాసులే. వారు గాని, వారి పూర్వులుగాని ఏ రాష్ట్రంనుంచి వస్తే మాత్రం ఏమి, వారి రాష్ట్రంలో నివాసం ఏర్పరచుకొని, యీ రాష్ట్రజీవనంలో పాల్గొంటుంటేచాలు, ఈ విధంగా ఆలోచించినా ఆంధ్రులను, బెంగాలీలను, డామిసైలు సర్టిఫికెటు అడగడంలో అర్థంలేదు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రేతరులు వచ్చి, స్థిర నివాసులతో ఉద్యోగాల విషయం, విద్యాలయాల్లో స్థానాల కోసం, పోటీ చేయకుండా ఉండడానికి, స్థిరనివాసులకు, రాష్ట్రేతరులకు కొంత తారతమ్యం చూపించాలి.

ప్రశ్న: కాంగ్రెసుకు ముస్లిములీగుకు 50-50 చొప్పున వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిలు స్థానాలు యిచ్చే ప్రణాళికతో వేవెలు వస్తే కాంగ్రెసు ఏ మంటుంది?

వేవెలు ఇంగ్లాండు ఎందుకు వెళ్లాడో నాకు తెలియదు. ఆతడేమి తీసుకువస్తాడో కూడా నేనూహించలేను. కాని నా ఆత్మవిశ్వాసం కోల్పోయి, వేవెలు ఏమి తీసుకు వచ్చినా మనం అంగీకరించాలని, దేశంలో ప్రచారానికి బయలుదేరే అంతటి దౌర్బల్యంతో నేను బాధపడడంలేదు. ఎంతమంది కాంగ్రెసువారో ఎంతమంది లీగు వారిని కౌన్సిలు మెంబర్లుగా నియమిస్తారన్న విషయం ముఖ్యంకాదు. ఎంత అధికారం ప్రజాప్రతినిధులకు వస్తుంది అన్న విషయం ఆలోచింప తగ్గది. నిజమైన అధికారాన్ని యిచ్చే ఏ ప్రణాళికనుగాని కాంగ్రెసు నిర్హేతుకంగా నిరాకరించదు. బ్రిటిషు ప్రభుత్వం యీ రాజకీయప్రతిష్టంభనను పరిష్కరించదు. జాతీయ విరుద్ధమైన యుద్ధానంతర స్కీములతో మనలను మభ్యపరుస్తుంది. కాంగ్రెసువాళ్లు ఏర్పరచకు అఖిలాస్త్రీయ సంఘంగానే ఉంటుంది. ప్రజలలో నైతిక, మానవిక బలం అభివృద్ధిచేయడానికి మనం పాటుపడాలి.

ఒరిస్సా ఆంధ్రులగతి

ఓడ్రప్రభుత్వ ఆలోచన

శ్రీ వి. వామనమూర్తి, ఒరిస్సాఆంధ్ర మహాసభ కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు:

ఒరిస్సా రాష్ట్రమున నివసించే ఆంధ్రులను ప్రభుత్వోద్యోగములనుండి తొలగించుటయే ప్రధాన కర్తవ్యముగా పెట్టుకొని ఒరిస్సాప్రభుత్వమువారు "డామిసైలు" కమిటీ ఒకటి, ఏర్పరచినారు రాష్ట్రము లోని ప్రముఖులసాక్ష్యముల కైకొని ఒక రిపోర్టు తయారుచేయ నియమించారు. ఈకమిటీవారు రాదాపు రెండు సంవత్సరములు రాష్ట్రమున పర్యటనముచేసి, సాక్ష్యములకైకొని, ఒరిస్సా రాష్ట్రమున డామిసైలు హక్కులు కలుగుటకు, కనీసము 50 సంవత్సరముల నిరంతర నిర్వివాదమైనవసముఖ్యావసరమని తీర్మానించారు. కమిటీలోని ఆంధ్రులు, వంగదేశీయులు, మార్వాడీలను పై తీర్మానము నెదిర్చినారు. కాని కమిటీలో ఒరియావారు హెచ్చుమంది ఉన్నందున వ్యతిరేకుల విన్నపము వ్రాణకరించి ఇలాతీర్మానించారు.

ఒరిస్సా ఆంధ్ర మహాసభవారు ఈ తీర్మానముల తీవ్రముగా ఖండించి, ఒరిస్సా రాష్ట్ర స్థాపనకుపూర్వము ఒరిస్సాలో నివసిస్తున్న ఆంధ్రులను రాష్ట్రవాసులుగ పరిగణించవలెనని, కానిపక్షమున "సేదరలైజేషను" యాక్టు ప్రకారము 30 వత్సరములు ఆ రాష్ట్రమున నివసించిన ప్రతి ఆంధ్రుని రాష్ట్రవాస సమానునిగా చేయవలయుననియు ఒరిస్సా గవర్నరుకు విన్నపములుచేసి, రాష్ట్రమంతటా తీవ్రమైన ప్రచారము చేసారు. కాని అలజడి నిష్ఫలమైనది. కమిటీ వారు రిపోర్టు వ్రాయుటపూర్తి చేశారు. ఆ రిపోర్టు, 50 సం॥ల నివాసము డామిసైలు హక్కులకు కనీసపు అవధరమని తీర్మానించనైనది. ఒరిస్సాప్రభుత్వమువారు ఈ రిపార్టును ఆమోదించినన్నారని వార్తలు వచ్చుచున్నవి. కమిటీ రిపోర్టు ఒరిస్సా ప్రభుత్వము ఆమోదించినచో ఆంధ్రులు ఒరిస్సారాష్ట్రమున వాసము చేయుట దుర్భరమగును. పై తీర్మానముల ప్రతిఘటించుట ప్రతిఆంధ్రుని కర్తవ్యము.

అఖిలభారతములోని ఆంధ్రులెల్లరును ఒరిస్సా ఆంధ్రులకు సహాయము చేయవలెను. కమిటీరిపోర్టును ఖండించి, కమిటీని రద్దుచేయమని ఒరిస్సా ప్రభుత్వముపై ఒత్తిడితేవలెను. ఆ ప్రాంతాలలోని భారతీయులకన్న ఒరిస్సా ఆంధ్రులు కడు అన్యాయములకు లోనగుచున్నారు.

రైతు - కూలీ తగాదా

దెందులూరులో కూలీల సమ్మెకట్టు

ఏలూరు జూన్ 1: రైతులకు పొలం కూలీలకు రాజీ కుదరనందున పొలం కూలీలే కాక ఇండ్లలో పనిచేసేవారు సహితం అన్నిరకాల కూలీలు దెందులూరు గ్రామంలో మే 28 నుండి సమ్మెచేస్తున్నారు.

(ఈ తగాదా తొలివార్త జూన్ 1 పత్రికలో అచ్చుపడినది)

నిరుడు రైతులు స్వయంగా సాగుచేసుకున్న ఎకరాలకన్న హెచ్చుభూమి స్వంతసేద్యం చేసుకోరాదని, ఈ విధంగా నిరుడు కౌలుకిచ్చిన భూమి అంతా యీ సంవత్సరంకూడా పాతవారికే కౌలుకిచ్చి తీరవలెనని కూలీలు కోరుతున్నందున రాజీ కుదరలేదని తెలుస్తున్నది. తాలూకా డిప్యూటి కలెక్టరు ఎతిరాయులుగారు ఉభయపార్టీలకు రాజీ కుదర్చబోయి విఫలులైరనిన్నీ తెలుస్తున్నది.

కొవ్వలిలో

రైతులకు, హరిజనులకు యిదేవిధంగా కొవ్వలిలోకూడా రాజీ కుదరక హరిజనులందరూ పనులోకి పోవటం మానివేశారు.

కీ॥ శే॥ శ్రీరంగం వెంకట రమణయ్యగారు

మద్రాసు, జూన్ 4: శ్రీ శ్రీరంగం వెంకట రమణయ్యగారు నిన్న సాయంత్రం రాయపేటలో మరణించారు. వీరు చిరకాలం విశాఖపట్నం ఏ. వి. యన్. కాలేజి హైస్కూల్ హెడ్మాస్టరుగా పనిచేసి నాలుగైదు సంవత్సరాల నుంచీ యీ నగరంలో ఉంటున్నారు. పి. టి. శ్రీనివాసయ్యంగారు, సెట్టి మాస్టరులతో వాడుకభాషకు ఖెంద్లో ప్రచారం చేసినవారు. శ్రీ శ్రీనివాసరావుగారు వీరి కుమారులు.

చైనా కొత్త ప్రధాని మాస్కో ప్రయాణం

ప్రాచ్యదేశాల సమస్యలపై స్టాలిన్‌తో సంప్రతింపులు

లండన్, జూన్ 3: చైనా కొత్త ప్రధాని డాక్టర్ టి. వి. సూంగ్ ప్రాచ్య దేశాలకు సంబంధించిన సమస్యలను మార్షల్ స్టాలిన్‌తో సంప్రతించే నిమిత్తం త్వరలో మాస్కో వెళ్లనున్నాడని రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

ఆర్థిక విషయాలలో అమెరికా ప్రతినిధులతో చర్చలు జయప్రదంగా ముగించుకొని, వారి అండతీసుకొనే ఇతడు మాస్కో వెడుతున్నాడు.

స్టాలిన్ సూంగ్ సంప్రతింపులలో కొరియా, మంచూరియాల భవిష్యత్తు విషయం ఉత్తర చైనాలోని కమ్యూనిస్టు ప్రభుత్వంతో ఇకముందు ఉండవలసిన సంబంధ బాంధవ్యాల విషయం ప్రధానంగా ఉంటాయనుకొంటున్నారు.

చైనాప్రధాని సూంగ్

కొరియా మంచూరియాల భవిష్యత్తు సమస్య

కైరో సమావేశం సందర్భంలో బ్రిటన్, అమెరికా, చైనాలు ప్రకటించిన ప్రకారం కొరియా స్వతంత్రరాజ్యంకావాలని రష్యా అభిప్రాయంగా కనపడుతుంది.

మంచూరియా విషయంలో కూడా చైనా కేంద్రప్రభుత్వంతో సంబంధంలేని స్వతంత్ర ప్రభుత్వం ఏర్పరచాలనే రష్యా అభిమతం.

రష్యాతో తమ ఇష్టమొచ్చిన విధంగా స్నేహసంబంధాలు ఉంచుకొనే స్వేచ్ఛ కొరియా, మంచూరియాలకు ఉండాలి.

చైనా, అమెరికాలవారు ఇంతవరకూ ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు.

కమ్యూనిస్టులతో సంబంధబాంధవ్యాలు

చైనాప్రభుత్వం కేవలం కోమింటాంగ్ పక్షం చేశుల్లోనే ఉండకుండా కమ్యూనిస్టులకుకూడా అందులో పాలుండాలని సోవియట్ ప్రభుత్వ ఆశయం. ఇది అమెరికావారు ఇష్టపడేరికాదు.

కనుక, సూంగ్ రాయబారం చాలా కష్టమైనది. రష్యా, అమెరికా, చైనాలు మూడింటినీ ఒక తాటిమీద నడిపించడం సామాన్యమా?

ఐతే ఇంకోసంగతిఉంది. కరదృతువు ఆక్రాంతంలో చైనాప్రభుత్వంలో మార్పు వస్తుందనీ, ఆ సందర్భంలో చాంగ్ కైషేక్ వ్యక్తిగత అధికారం పోతుందనీ అనుకొంటున్నారు. సూంగ్ ఈ సంప్రతింపులలో గెలుచుకొచ్చినంటే అతనికి కమ్యూనిస్టుల అండ దొరుకుతుంది. అప్పుడతడు చాంగ్ కైషేక్‌నూ, సూంగ్ వంశ ప్రతికూలురనూ ప్రతిఘటించగల స్థితిలో ఉంటాడు.

ఏమైనా సూంగ్ రష్యా అమెరికాలను రెండింటినీ ఒక్కదారిన పెట్టగల సూచన లేమీ లేవు. అందులో అతడు విఫలుడైతే, అటు అమెరికా ఒక పంథా, ఇటు రష్యా ఒకపంథా అవలంబిస్తాయి.

బ్రిటన్ అభిప్రాయం అవ్యక్తంగా ఉంది

ఈ విషయంలో బ్రిటను అభిప్రాయం అవ్యక్తంగాఉంది. జపాన్‌ను కూలదోసే విషయంలో గానీ, హాంకాంగ్, మలయా భవిష్యత్తు విషయంలోగానీ బ్రిటన్ ఏమి అనుకొంటోందో స్పష్టం కావడంలేదు.

అమెరికావారుకూడా జపాన్ పై యుద్ధంలో బ్రిటన్ సర్వశక్తుల్నీ వినియోగించేటట్టులేదు అని ఒకసారి, బ్రిటన్ సహాయమూ అక్కర్లేదు భారతదేశంతో డ్వాటూ అక్కర్లేదు అని ఒకసారి పరస్పర విరుద్ధమైన మాటలంటున్నారు.

'ఇజ్వెస్టియా' విమర్శ

చైనావారు చాలా అనుకూలమైన పరిస్థితులలోకూడా పోరాడకుండా లొంగిపోవడం జరిగిందనీ, ఇదిచూస్తే జపానుతో యుద్ధం చేయడంలోకంటే గోరిల్లా సేనను నాశనం చేయడంలో వారు దీక్షపట్టినట్లున్నారనీ, కోమింటాంగ్ ప్రభుత్వం నియంతృత్వాన్ని నిలపడానికి యత్నిస్తున్నదనీ, ప్రజాస్వామిక పద్ధతులకు ప్రతికూలంగా పనిచేస్తోందనీ, శత్రువును పరిమార్చడమేకాక, జాతీయోద్యమ సాధించి ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొల్పుకోవలసిన ఆవశ్యకతను చైనీయులు గ్రహిస్తున్నారనీ 'ఇజ్వెస్టియా' పత్రిక విమర్శించింది.

పంచాయతిదార్లకు సహకారబోధ

హిందూపురం, జూన్ 2: మే 17-వ తేదినుంచి జరిగిన పంచాయతిదార్ల శిక్షణా తరగతులు 31-వ తేదిన ముగిసినవి. ఆనాడు అనంతపురం డిప్యూటి రిజిస్ట్రారు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సహకారబోధను గురించి పలువురు ఉపన్యసించారు. ఈ తరగతులు అనంతపురం కోఆపరేటివ్ ఇన్స్టిట్యూట్ పెత్తినాన జరిగినవి. ఈ సంస్థ సహకూర్థం 30 తేదీన నాటకం ఆడారు.

కస్తూర్బా భవనము

గూడూరు, జూన్ 1: నిన్న ఏనుగ వెంకట నరసారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో అ. భా. మహిళా సంఘం గూడూరు శాఖ అధ్యక్షురాలు పెద్దాపు మహాలక్ష్మమ్మగారు కస్తూరిబాయి భవన గృహప్రవేశ ఉత్సవము చేశారు. ఏనుగ నరసారెడ్డి, అనపల్లి సుబ్బరామరెడ్డి మున్నగువారు 3700/- లు పై చిల్కు విరాళము ఇచ్చారు. ఇరువురంగీకులు, కుట్టుపని, ఇంగ్లీషు, హిందీ, తూలువకుకు మొదలైనవి నేర్పుతున్నారు.

తాడేపల్లి గూడెం

పసల సూర్యనారాయణరావుగారి అధ్యక్షతన, జూన్ 1 న జరిగిన బహిరంగసభకు పెద్దఎత్తుగా హరిజనులు వచ్చారు. హరిజనులకు చేయవలసిన సౌకర్యవసతులను గురించి పలువురు ఉపన్యసించారు.

గోధుమలు రేషన్

హిందూపురం జూన్ 2: బియ్యపు కోటాలో తక్కువగు గోధుమలు ఇస్తూవున్నారని 1 తేదీనుంచి మానివేసి ప్రత్యేకగా బియ్యమే యిస్తున్నారు.

పోపలూరి పిల్లబ్రహ్మంగారి వసంతోత్సవము అయిదురోజులు జరిగినవి. అన్నదానం చేశారు.

దేవకరణ్ నాన్‌జీ సుప్రసిద్ధ సంస్థ.

హెడ్డాఫీసు:-దేనా బ్యాంకు బిల్డింగ్సు, బొంబాయి.

దేవకరణ్ నాన్‌జీ కంపెనీ, బొంబాయిలో అతి ప్రాముఖ్యవ్యాపారసంస్థలలో నొకటి. వీరు మొదట గవర్నమెంటు సెక్యూరిటీలు, స్టాకులు, షేర్లు, నండి బంగారం, ధాన్యములు, నిస్తులు మొదలైన వాటిలో వ్యాపారము చేయుచుండెడివారు. ఇపుడు ఫైనాన్షియర్సు, బ్యాంకర్లు, ఇన్‌స్యూరర్సు, బ్రోంటర్సు, పబ్లిషర్సు, భూస్వాములు. ఈ కంపెనీ సంస్థాపకుడు కీ॥ శే॥ సేట్ దేవకరణ్ నాన్‌జీ గారు. వీరి జన్మస్థలము, మహాత్మ గాంధిగారి జన్మస్థలమైన పోర్ బందర్ (కతియవార్). వీరు గూడ అదే మోఢ్ బనియ (హిందు) కులమునకు చెందినవారు. ఇంగ్లీషు విద్యాభ్యాసమునకు వీరు 11-వ యేట బొంబాయికి చేరిరి. తమ మందు విధిగా యెల్లప్పుడును యీ కంపెనీ ప్రతినిధి యొకరు సభ్యులుగా నున్నారు. చువిలాల్ దేవకరణ్ నాన్‌జీగారు, పెక్కు సంవత్సరములు, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజికి డైరెక్టరుగాను గౌరవకోశాధ్యక్షుడుగాను పనిచేసియున్నారు.

ప్రాణ్‌లాల్ దేవకరణ్ నాన్‌జీ, జే. పి.

చైర్మన్, దేనా బ్యాంకు.

అన్నగారైన చుగోల్‌దాస్ నాన్‌జీగారి సహాయముతో 1876 సం॥న మెట్రిక్యులేషన్ పరీక్షలో నుత్తీర్ణులైరి. 1879 లో వీరు మెసర్సు దేవకరణ్ నాన్‌జీ అనుపేరుతో ఒక స్టాకు బ్రోకర్సు వ్యాపారమును, చుగోల్‌దాస్ అండ్ కంపెనీ పేరుతో గవర్నమెంటు సెక్యూరిటీల డీలర్సు, బ్రోకర్సు వ్యాపారమును ప్రారంభించిరి. సత్యమే వీరి ఆదర్శమైయుండెను. వీరి సౌజన్యతేజల్లను, అసమానమైనకృషివల్లను, గొప్ప మేధాశక్తి, దూరదృష్టివల్లను, ఈ కంపెనీ దినదినప్రవర్ధమానమై, శీఘ్రకాలమునే స్టాకు బ్రోకర్లు ఫైనాన్షియర్సు మర్చంట్సులలో మొట్టమొదటిదిగ పేరు ప్రతిష్ఠించుకొనెను.

సేట్ దేవకరణ్ నాన్‌జీ 1922 సం॥ లో స్వర్గస్థుడైన పిమ్మట, అతని ముగ్గురు కుమారులు, దునిలాల్ దేవకరణ్ నాన్‌జీ, ప్రాణ్‌లాల్ దేవకరణ్ నాన్‌జీ, మరూ దేవకరణ్ నాన్‌జీ తండ్రి స్థానము నాక్రమించిరి. తన వ్యవహారదక్షతవల్లను, ప్రతిభవల్లను, కంపెనీని మిక్కిలి వృద్ధిచేసిన మరూ దేవకరణ్ నాన్‌జీ 1923 లో 32-వ యేట మరణించెను.

ఈ కంపెనీ హెడ్డాఫీసు యిప్పుడు బొంబాయి, పోర్టు, గ్రేట్ఫైట్ స్ట్రీట్ సర్కిలులో, దేవకరణ్ నాన్‌జీ బిల్డింగ్సులో నెలకొల్పబడినది. బొంబాయిలోని ముఖ్యమైన మార్కెటు లన్నిటియందును వీరి బజారు ఆఫీసులు కలవు. భారతదేశములో ముఖ్యమైన పట్టణములందును, ఐరోపాలో మరి అమెరికాలోను వీరి ఆఫీసులు కలవు. వీరి వ్యాపారములోని వివిధశాఖలకు అధిపతులుగా 40 మందిని నియోగింపబడి పనిచేయుచున్నారు. బొంబాయిలో ప్రతిష్ఠాత్మక సంస్థయందును అనగా, బొంబాయి చేంబర్ ఆఫ్ కామర్సు, నేటివ్ షేర్ అండ్ స్టాక్ బ్రోకర్సు అసోసియేషన్, యింకియన్ మర్చంట్సు చేంబర్, సూర్వారీ చేంబర్ ఆఫ్ కామర్సు యిన్సూరెన్సు కంపెనీ అండ్ మర్చంట్సు అసోసియేషన్, లివర్‌పూల్ కాటన్ అసోసియేషన్ లిమిటెడ్ లివర్‌పూల్, బాంబే ప్రాక్సీ (బ్యాంకర్సు) అసోసియేషన్, బాంబే బులియన్ యక్ఛేంజి లిమిటెడ్, బాంబే టీవర్ సీస్ ట్రేడ్ బ్రోకర్సు అసోసియేషన్ గ్రెయిన్స్ అండ్ సీడ్స్ బ్రోకర్సు అసోసియేషన్, ప్రాస్పెక్ట్ టీకర్సు అసోసియేషన్ మొదలైన సంస్థల కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా నున్నారు. చువిలాల్ దేవకరణ్ నాన్‌జీగారు, పెక్కు సంవత్సరములు, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజికి డైరెక్టరుగాను గౌరవకోశాధ్యక్షుడుగాను పనిచేసియున్నారు.

ప్రాణ్‌లాల్ దేవకరణ్ నాన్‌జీ, జే.పి. గారు, 1944 లో యిండియన్ మర్చంట్స్ చేంబరుకు ప్రెసిడెంటుగను, బొంబాయి స్టాక్సు (బ్యాంకర్సు) అసోసియేషన్ ప్రెసిడెంటుగను ఉండిరి. బ్యాంకర్సు అసోసియేషన్ నిర్మాణమునకు బొంబాయిలో బ్యాంకులచే నియమింపబడిన కమిటీకి వీరు వైస్ ప్రెసిడెంటుగ నుండిరి.

దేనా బ్యాంకు లిమిటెడ్.

కీ॥ శే॥ సేట్ దేవకరణ్ నాన్‌జీగారికి బ్యాంకింగు వ్యాపారమన్న మిక్కిలిమక్కువ కాని వారు తమ జీవితకాలములో బ్యాంకును నెలకొల్పలేక పోయిరి. ప్రాణ్‌లాల్ దేవకరణ్ నాన్‌జీగారు తండ్రి మనోవాంఛిత

సేట్ దేవకరణ్ నాన్‌జీ.

స్థాపకుడు: దేవకరణ్ నాన్‌జీహాన్.

మును యీడేర్చి 'దేనా బ్యాంక్' అని పిలవబడే దేవకరణ్ నాన్‌జీ బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్‌ను స్థాపించెను. ఈ కంపెనీకి అనుమతి పొందిన మూలధనము ఒక కోటి రూపాయలు. ఇందాకా వేసి వెల్లించిన మూలధనము యాభైలక్షలు. ఈనాటికి బ్యాంకు రిజర్వు ఫండు రు. 12 లక్షలు. 1945 ఏప్రిల్ 30 వ తేదీకి మొత్తము డిపాజిట్లు రు. 7,38,56,312 లు. ఏప్రిల్ ఆఖరు వరకు మొత్తము వర్కింగు ఫండ్సు రు. 9,12,30,312 లు. ఖాతాల మొత్తము సంఖ్య 39,043. బ్రాంచీల సంఖ్య 41. ఈ కంపెనీవారు మద్రాసులో నెం. 29 రు లింగిచెట్టి వీధియందు 1945 జూలై 5 వ తేదీ మంగళవారము నాడు 42 వ బ్రాంచి తెరచుచున్నారు.

ప్రాణ్‌లాల్ దేవకరణ్ నాన్‌జీగారు కంపెనీ అధ్యక్షులు. కీ॥ శే॥ సేట్ దేవకరణ్ నాన్‌జీగారి మనుమలలో నొకరైన ప్రవీణ్‌చంద్ర వి. గాంధిగారు మేనేజింగు డైరెక్టరు. జనరల్ బ్యాంకింగు సర్వీసుతోపాటు, దేనా బ్యాంకు, సేఫ్ డిపాజిట్ వాల్టులు, సేవింగ్సు యిన్‌స్యూరెన్సు స్కీము, యిన్‌వెస్టుమెంటు సర్వీసు, క్యాషు సర్టిఫికెట్లు, సంకీ సేవింగ్సు బ్యాంకు సర్వీసు, యెస్టేట్ కస్టోడియన్ అండ్ ట్రస్టీ డిపార్టుమెంటు లేర్పాటు లేగలవు.

ప్రవీణ్‌చంద్ర వి. గాంధి,

మేనేజింగు డైరెక్టరు, దేనా బ్యాంకు

1938 లో దేవకరణ్ నాన్‌జీ యిన్‌వెస్టుమెంటు కంపెనీ లిమిటెడ్ అనుపేరుతో ఒక కంపెనీ స్థాపించి దేవకరణ్ నాన్‌జీ కంపెనీవారు, ఆర్థికప్రపంచమున తమవ్యాపారమును యింకను విస్తరించియున్నారు. ఈ కంపెనీ అనుమతి పొందిన మూలధనము 2 కోట్లు, జారీచేసి చందా వేసిన మూలధనము రు 1 కోటి. వెల్లించిన మూలధనము రు 25 లక్షలు. 1945 సం॥ మార్చి 31-వ తేదీతో అంతమైన సంవత్సరపు ఆయవ్యయ పట్టికప్రకారము, ఈ శాఖలో బ్రహ్మాండమైన అభివృద్ధి కలిగి, ప్రస్తావన సంవత్సరమునకు రు 4,52,000 లు రాబడిగడించినది. కంపెనీ పరిపాలకవర్గములో పెట్టుబడులు, వ్యాపారము, వాణిజ్యము, ఆర్థికము, పరిశ్రమ మున్నగువాటిలో మంచి అనుభవము గల వర్తకశిఖామణు లున్నారు. ఈ కంపెనీ తన వుద్దేశ్యముల ప్రకారము, పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు మున్నగువాటిని నెలకొల్పుటకు, అండర్ రైట్ చేయుటకు, వాటికి పెట్టుబడి చేయుటకు అధికారము కలిగియున్నది. భారతపరిశ్రమల అభివృద్ధికి శాస్త్రశిక్షణ పని చేయుటకు కంపెనీవారు వుద్దేశించియున్నారు.

దేవకరణ్ నాన్‌జీ వారికి స్వంత ముద్రణాలయము, ప్రచురణలు కలవు. దేవకరణ్ నాన్‌జీ ప్రింటింగ్ అండ్ పబ్లిషింగ్ కంపెనీ లిమిటెడ్ అను పేరుతో ఒక శాఖ 'దేవకరణ్ నాన్‌జీ పీస్లీ మార్కెటు సర్వే' అను వారపత్రికను ప్రకటించుచున్నారు. ఇందులో ఆర్థిక మార్కెటు సెక్యూరిటీ మార్కెటు స్టాకు యెక్ఛేంజి, కాటన్ మార్కెటు, బులియన్ మార్కెటు గురించి ప్రకటింపబడును. "దేవకరణ్ నాన్‌జీ డెయిలీ మార్కెట్ రిపోర్టు" అను పేరుతో ఒక డెయిలీ రిపోర్టుగూడ ప్రకటింపబడుచుండెను. కాని కాగితము కంట్రోలువల్ల అది తాత్కాలికముగా నిలిపివేయబడినది. "దేవకరణ్ నాన్‌జీ బొంబాయి యిన్‌వెస్టర్సు యియర్ బుక్" అనుపేరుతో ఒక వార్షిక సంచికనూ ప్రకటింపబడుచున్నది. పెట్టుబడిచేయుప్రజలకు మిక్కిలి ఆదరణీయముగా నున్నవి. ప్రథమ శ్రేణిలో ఒక సచిత్రవారపత్రికను, ఒక ఆర్థికపత్రికను, మరియు ఆయా కాలములకు సంబంధించిన యితర విషయములను, ఆర్థికవిషయములతో విజ్ఞానదాయకమైన కరపత్రములు, ప్రకటింపబడుచు కంపెనీవారి గుయ్యారంతిర వ్యాపార విస్తారప్రణాళికలలో ఒకభాగమైయున్నది.